ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

3.7.2025
గురువారం Thursday
సంపుటి (volume): 1
సంచిక (Issue): 32
పేజీలు : 16
Pages : 16
వెల రూ. 2.00
Published from : Hyderabad
Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789




04

## కొన్ని వస్తువులపై జీఎస్టీ తగ్గింపు

ప్రభుత్వ యోచనలో ఉన్నట్లు సమాచారం



04

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

జనవరి 28 నుంచి 31 వరకు జాతర



## ఫార్ములా ఈ కార్ రేస్ కేసు

అరవింద్ కుమార్‌కు ఎసిబి మరోసారి నోటీసులు

03

# హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

### తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం

- కార్పొరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు
- బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం
- నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్



రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు. ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు.

**హైదరాబాద్, జులై 2:** హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు. నగరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజ లకు రెండో అతిపెద్ద హాస్పిటల్ అందుబాటులోకి తీసుకొచ్చినందుకు

మిగతా 2 లో

## ప్రతి విద్యార్థి ఇంటర్ చేయాలి

డ్రాపవుట్స్ కారణాలు పరిశీలించండి



విద్యా శాఖపై సమీక్షలో సీఎం

02



## చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు

- 5691 మంది చేనేత కార్మికులకు లబ్ధి
- పరిపాలన అనుమతులు జారీ-చేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడి

**హైదరాబాద్, జులై 2 :** ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల)కే మాఫీ

మిగతా 2 లో

## రాష్ట్రానికి తగిన యూరియా కేటాయించండి

కేంద్రానికి లేఖ రాసిన మంత్రి తుమ్మల

02

## దేశానికి మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్



- తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ
- నదీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- మంత్రి పొంగులేటి

03

## దుష్ప్రచారాలు ఆపండి



- అసెంబ్లీలో మేం చర్చకు సిద్ధం.. మీరు సిద్ధమా
- సీఎం రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్

03

బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎంని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.



## బీజేపీ అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం

పలు రాష్ట్రాల్లో పూర్తయిన అధ్యక్షుల ఎన్నిక

02

## క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే

- అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం
- ప్రభుత్వ దర్యాప్తునకు సహకరిస్తాం
- కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన




02

# మూడు రోజులైంది మావారి ఆచూకీ చెప్పండి

- మంత్రి దామోదర రాజనర్సింగపై పాశమైలారం బాధిత కుటుంబాల ఆగ్రహం
- మంత్రితో బాధితుల వాగ్వాదం
- మీనాక్షి, మహేష్‌కుమార్‌తో కలిసి మరోమారు ఘటనా స్థలం పరిశీలన

02

సిగాచి పరిశ్రమ వద్దకు బుధవారం ఉదయం చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు.

- సంగారెడ్డి, జులై 2:





# క్షతగాత్రుల బాధ్యత మాదే

## అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం.. కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన

**సంగారెడ్డి, జులై 2:** పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. ప్రమాదంపై స్టాక్ ఎక్ఛేంజ్ కు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక సిగాచి కంపెనీపై 4 సెక్షన్ల కింద కేసు నమోదైంది. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

# చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోట్లు

మొదటి పేజీ తరువాయి

వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్దిదారుల వెరిఫికేషన్ పక్రియ కొనసాగు తుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫిని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్ధేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు ÷ఉఅక్ష నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆర&ధర్లు వచ్చాయని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్లు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.

# రాష్ట్రానికి తగిన యూరియా కేటాయించండి : తుమ్మల



**హైదరాబాద్, జులై 2 :** రాష్ట్రానికి సరిపడేంత యూరియాను కేటాయించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. యూరియా కొరతను అధిగమించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్‌నడ్డాకు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు మంత్రి లేఖలు రాశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రాష్ట్రంలో యూరియా అవసరం అంతకంతకు పెరిగిపోయిందని తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్ టన్నుల కోటాను కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిందని.. అందులో ఇప్పటి వరకు 3.06 లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయిందని చెప్పారు.అరకొర సరఫరా కారణంగా రాష్ట్రంలో దాదాపు 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తాజాగా జులై నెలకు నిర్దేశిరచిన సప్లై ప్లాన్ ప్రకారం రాష్ట్రానికి 1.60 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందన్నారు. కానీ అందులో 60 శాతం ఇంపో÷–టర్గ÷డ్? యూరియాను కేటాయించటం ఆందోళన కలిగిస్తోందని లేఖలో పేర్కొన్నారు. దిగుమతుల ద్వారా రాష్ట్రానికి రావాల్సిన యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే పరిస్థితి లేదని, ఇప్పటి వరకు ఆ యూరియాను రవాణా చేసేందుకు అవసరమైన నౌకల కేటాయింపు జరగలేదని లెటర్‌లో ప్రస్తావించారు. దీంతో ఖరీఫ్‌పంటలకు అనువైన సమయంలో యూరియా కొరత రైతులను ఆందోళనకు గురి చేస్తోందని మంత్రి తుమ్మల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. యూరియా సరఫరాపై కేంద్రం తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జులై నెలకు కేటాయించిన 0.97 లక్షల మెట్రిక్ టన్నుల ఇంపోర్టెడ్ యూరియాకు నౌకలను కేటాయించాలని కోరారు. ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి తెలంగాణకు స్వదేశీ యూరియా సరఫరాను 30,800 టన్నుల నుంచి 60,000 టన్నులకు పెంచాలని వినతి చేశారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు తలెత్తిన యూరియా లోటును భర్తీ చేయడానికి అదనపు కోటాను కేటాయించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లేఖలో కోరారు.

# హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి



డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నా మన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని, రూ.21,500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి

- డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి
- చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు
- విద్యా శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జులై 2:** పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉ ంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉ ందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం పక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ పక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల పక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మావారి ఆచూకీ చెప్పండి

- మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర
- మీనాక్షి, మహేశ్ కుమార్ గౌడ్ రాక
- మంత్రిని నిలదీసిన బాధిత కుటుంబాలు



**సంగారెడ్డి, జులై 2 :** సిగాచి పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం ఉదయం ఘటనా స్థలికి చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని.. 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారని తెలిపారు. 11 మంది మృతదేహాలను అప్పగించామన్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. కంపెనీ యజమాని అందుబాటులోకి వచ్చారని.. ఇప్పటికే కంపెనీపై కేసు నమోదు చేయించామన్నారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 11 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందని మంత్రి దామోదర వెల్లడించారు. ఈ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సీరియస్‌గా తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందని.. కంపెనీ నుంచి కూడా బాధితులకు నష్టపరిహారం అందజేసేలా చూస్తామని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కమిటీ వేశామని మీనాక్షి తెలియజేశారు. ముఖ్యమంత్రి , మంత్రులు ఈ ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. మృతదేహాలను ప్రత్యేకంగా ఫ్రీజర్లలో మార్చురీలో భద్రపరిచామన్నారు. గాయపడిన వారికి కంపెనీ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమలో మూడోరోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారీ క్రేన్లు, జేసీబీలతో శిథిలాల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. అయితే తమ వారి ఆచూకీ తెలియడంలేదంటూ ఘటనా స్థలిలో బంధువుల ఆందోళనకు దిగారు.



# బీజేపీ అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం

## పలు రాష్ట్రాల్లో పూర్తియన అధ్యక్షుల ఎన్నిక

**న్యూఢిల్లీ, జులై 2:** బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పక్రియ మరింత వేగవంతమైంది. ఇందులో భాగంగా 7 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలకు పార్టీ అధ్యక్షులను బీజేపీ నియమించింది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరం, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌కు కొత్త అధ్యక్షులను నియమించింది. బీజేపీ సంఘటన్ పర్వ్ (ఆర్గనైజేషనల్ డ్రైవ్) రెండో దశలో భాగంగా మొత్తం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. రాబోయే రెండు రోజుల్లో పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల కొత్త అధ్యక్షులను ప్రకటించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో ఇంతవరకూ 28 రాష్ట్రాల్లో విజయవంతంగా అంతర్గత సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పక్రియకు కనీసం 19 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షుల ఎన్నిక తప్పనిసరి. ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా వంటి కీలక రాష్ట్రాల్లో ఇంటర్నల్ ఎలక్షన్ పూర్తికాగానే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ఏపీకి మాధవ్, తెలంగాణకు రామచంద్రరావుఉల ఎన్నికైన సంగతి తెలిసిందే.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# దేశానికి మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

- తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ
- నదీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, జులై 2:** ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెకటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు. నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముస్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజమ్ముల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా భూములపై కాంగ్రెస్ గద్దలు

అడ్డంగా దోచుకుంటున్న నేతలు

రైతులను మోసం చేస్తున్నా పట్టించుకోరా

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జులై 2:** హైదరాబాద్ ఫార్మాసిటీ భూములను కాంగ్రెస్ పార్టీ నేతల దోపిడి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలవగానే ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేసి, భూములను రైతన్నలకు తిరిగి ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి, తమ కాంగ్రెస్ లీడర్లతో కలిసి ఫార్మాసిటీ భూములను కొట్టేస్తున్నారు. ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ నేతలు గద్దల మాదిరి వాలి దోచుకుంటున్నారు. ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతన్నలకు నష్టపరిహారంగా కేటాయించిన ఇండ్ల స్థలాలను కాంగ్రెస్ నేతలు తమ పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు దక్కాల్సిన ఇండ్ల స్థలాలను అతి తక్కువ రేట్లకు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు నష్టపరిహారం గా దక్కాల్సిన దానిని కాంగ్రెస్ నేతలు ఎందుకు దోచుకుంటున్నారని నిలదీసారు. రాష్ట్ర అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన రైతన్నలను కూడా వదలకుండా, దోపిడి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరు సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మరిచిపోయి, ఇప్పుడు రైతులకు ఇవ్వాల్సిన భూములను కాంగ్రెస్ నేతలు స్వాధీనం చేసుకుంటున్నారన్న ఆరోపణలు చేశారు. కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో, 'రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ఇప్పటి వరకు హక్కుగా రావాల్సిన ఇంటి స్థలాలను ఇవ్వలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు, మీర్‌ఖాన్‌పేట లేఅవుట్‌లో పొజిషన్ ఇవ్వడమైతే ఫలించలేదని గుర్తు చేశారు.రాష్ట్ర అభివృద్ధికి తమ భూములు ఇచ్చిన రైతన్నలను వదలకుండా, నష్టపరిహారంగా ఇచ్చే భూముల్ని కూడా దోచుకుంటున్న తీరు సిగ్గుచేటు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు.



# 17న రైలురోకో చేసి తీరుతాం

బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

ఖమ్మంలో పోస్టర్ ఆవిష్కరించిన కవిత

**ఖమ్మం, జులై 2:** 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు జులై 17వ తేదీన రైలు రోకో కార్యక్రమానికి పిలుపు నిచ్చామని తెలిపారు. ఈ రైలు రోకోలో అత్యధిక సంఖ్యలో పాల్గొని.. బీసీ రిజర్వేషన్లు ఉద్యమానికి మద్దతు తెలపాలంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొనాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌రావుదే బాధ్యత అని కవిత స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకోకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. అందులోభాగంగా ఇటీవల అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఖమ్మం జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా అని గుర్తు చేశారు. అయితే వైరా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మరణం బీఆర్ఎస్ పార్టీతోపాటు ఖమ్మం జిల్లాకు తీరని లోటన్నారు. మదన్ లాల్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు. మదన్‌లాల్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కవిత భరోసా ఇచ్చారు.

# తెలంగాణలో చంద్రబాబు కోవర్టులు

వారికి నల్లా, విద్యుత్ కనెక్షన్లు కట్ చేయాలి

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హాట్ కామెంట్స్



**హైదరాబాద్, జులై 2 :** ఏపీ సీఎం చంద్రబాబు కోవర్టులు తెలంగాణలో ఉన్నారంటూ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్న లెటర్లు రాసుడు కాదుని, ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్డు కాంట్రాక్టులు చూసేది వాల్లే అని విమర్శించారు. ఆ కోవర్టులకు కరెంట్ కనెక్షన్, నల్లా కనెక్షన్‌లు కట్ చేయండని విజ్ఞప్తి చేశారు. మంచిగ మాట్లాడితే ఆంధ్ర వాళ్లు మాట వినరు అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. 'బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఎమ్మెల్యేగా ఒక సూచన చేస్తున్నా. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్న లెటర్లు రాసుడు కాదు. సీఎం చంద్రబాబు కోవర్టులు తెలంగాణలో ఉన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్డు కాంట్రాక్టులు చూసేది వాల్లే. ఆ కోవర్టులకు కరెంట్ కనెక్షన్, నల్లా కనెక్షన్‌లు కట్ చేయండి. ఇరిగేషన్ ప్రాజెక్టు పైసలు ఒక్క రూపాయి ఇవ్వకండి. వాల్లే చంద్రబాబు వద్దకు వెళ్లి కాళ్లు పట్టుకొని బనకచర్ల బంద్ పెట్టిస్తారు. మంచిగ మాట్లాడితే ఆంధ్ర వాళ్లు మాట వినరు' అని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# తెలంగాణలో విస్తారంగా వర్షాలు

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**హైదరాబాద్,జులై 2 :** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెండురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం సైతం పడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మంగళవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోం ది. విత్తనాలు వేసి వర్షం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీయనున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడనుంది. రాష్ట్రంలో ఉరుములతో కూడిన వర్షం పడనున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్లలో 85.3 మిమీ వర్షం కురిసింది. భద్రాద్రి జిల్లా బుర్గంపహాడ్‌లో 72.3 మిమీ, ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంతంలో 62 మిమీ వర్షం పడింది. జీహెచ్‌ఎంసీ పరిధిలోని సెంట్రల్ / సౌత్ సిటీలో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. షేక్‌పేట 43.8 మిమీ, బంజారాహిల్స్ 43 మిమీ, ఖైరతాబాద్ 40 మిమీ, గన్‌ఫౌండ్రీ 37 మిమీ, మలక్‌పేట 37 మిమీ వర్షం కురిసింది.

# బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

అసెంబ్లీలో మేం చర్చకు సిద్దం.. మీరు సిద్దమా

సీఎం రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్



**హైదరాబాద్, జులై 2 :** బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుసవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్.. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయ వాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నిం చారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# పాశమైలారం ఘటనపై దర్యాప్తు చేపట్టాలి: ఓవైసీ



**హైదరాబాద్, జులై 2:** సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు మరణించిన ఘటనపై ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అదొక దురదృష్టకరమైన ఘటన అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. ఈ ఘటనలో 38 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, ఇది బాధాకరమైన ఘటన అని అన్నారు. మృతుల్లో ఎక్కువగా జార్ఖండ్‌కు చెందిన వారు ఉన్నారని తెలిపారు. గుర్తించలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన తర్వాతనైనా ఘటనపై వేగంగా దర్యాప్తు జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు.ఈ ప్రమాదంలో సిగాచీ ఫార్మా ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పిదం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. కాగా సిగాచీ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిపేయి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది

# ఫార్ములా ఈ..కార్ రేస్ కేసు

అరవింద్ కుమార్‌కు ఎసిబి మరోసారి నోటీసులు




**హైదరాబాద్, జులై 2:** ఫార్ములా ఈ..కార్ రేస్ కేసులో ఐఎఎస్ అరవింద్ కుమార్‌కు ఎసిబి మరోసారి నోటీసులు జారీ చేసింది. గురువారం ఉదయం 11.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఎసిబి నోటిసుల్లో పేర్కొంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో ఫార్ములా ఈ కార్ రేసింగ్ పోటీలు నిర్వహించిన విషయం తెలిసింది. ఈ ఫార్ములా కార్ రేస్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిధుల చెల్లింపు జరిగిందన్న అభియోగాలపై ఎసిబి కేసు నమోదు చేసింది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను ఎ1, ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఎ2, హెచ్ఎండిఎ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిని ఎ3 నిందితులుగా చేర్చారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఐఎఎస్ అరవింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలను ఇప్పటికే ఎసిబి అధికారులు విచారించారు. కెటిఆర్‌ను ఇటీవల విచారించిన అధికారులు ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో ఐఎఎస్ అరవింద్ కుమార్‌ను విచారించేందుకు నోటిసులు ఇచ్చినట్లు సమాచారం.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..



# బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం సహించడం

- తన వారసత్వం కొనసాగాలా లేదా అన్నది ప్రజలే నిర్ణయిస్తారు
- సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దలైలామా



**న్యూఢిల్లీ, జులై 2:** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తాజాగా చైనాకు షాక్ ఇచ్చారు. 15వ దలైలామా ఎంపిక పక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.తన వారసత్వం కొనసాగాలా, వద్దా అనే విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని తాను 1969లోనే వెల్లడించినట్లు దలైలామా పేర్కొన్నారు. తాజా అభిప్రాయాల ఆధారంగా గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్ మాత్రమే దలైలామా పునర్జన్మను నిర్ణయిస్తుందని.. ఈ ప్రక్రియలో మరెవరికీ జోక్యం చేసుకొనే అధికారం లేదని తేల్చిచెప్పారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. స్పందించిన వారిలో టిబెట్ మతపెద్దలు, చైనాలోని వారు కూడా ఉన్నట్లు వెల్లడించారు. తన వారసత్వం భవిష్యత్తులో కొనసాగాలని వారంతా కోరుకున్నట్లు తెలిపారు. చాలా ఏళ్ల క్రితం దలైలామా ఒక దశలో తనతోనే ఈ సంప్రదాయం ముగిసిపోతుందని ఆందోళన చెందారు. కానీ, ఆ తర్వాత తన పునర్జన్మ టిబెట్ బయట జరగొచ్చని చెప్పారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే కీలుబొమ్మను దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ఎప్పటినుంచో ఉబలాటపడుతోంది. ఆ ప్రాంతాన్ని 1950లో ఆక్రమించిన చైనా– ఆ తరవాత దాన్ని తన భూభాగంలోకి మార్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. ముఖ్యంగా చైనీస్ మూలాలున్న హన్ జాతి ప్రజలు ఇబ్బడిముబ్బడిగా టిబెట్‌లో స్థిరపడేలా చేసింది. ఆక్రమణ తరవాత లక్షల సంఖ్యలో అక్కడి చిన్నారులను దూర ప్రాంతాలకు తరలించి వారికి బ్రెయిన్ వాష్ చేసింది. అక్కడి పీఠభూమిలో విస్తారంగా బొగ్గు, రాగి, క్రోమియం, లిథియం, జింక్, సీసం, బోరాన్ నిక్షేపాలు ఉండడంతో వాటిపైనా చైనా కన్నేసింది. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావించింది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని ఎంపిక చేసే పక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.



# జీఎస్టీ బాదుడుపై నోరు మెదపని చంద్రబాబు

సంపాదకీయం

జీఎస్టీ ఏ ముహూర్తాన వచ్చి చేరిందో కానీ ప్రజల నడ్డి విరుస్తోంది. ఎంతగా అంటే ఏది కొన్నా దానిపై అధిక మోతాదులో పన్నులకే సరిపోతోంది. చివరకు మనం ఆరోగ్యం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్, సేవింగ్స్ కోసం తీసుకున్న జీవితభీమాలపైనా జీఎస్టీ తప్పడం లేదు. 12 నుంచి 18శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్‌డిఎ కూటమిలో ఉన్న టిడిపి, నితీశ్ కుమార్ పార్టీలతో సహా ఇతర చిల్లర పార్టీలు కూడా దీనిపై మోడీని నిలదీయడం లేదు. ప్రజలు పడుతున్న బాధలకన్నా ఆదాయం సమకూరడమే వారికి ముఖ్యమయ్యింది. ఎందుకంటే జీఎస్టీ ఎంత వసూలు అయితే అందులో సగం రాష్ట్రాలకు వెళుతుంది. దీంతో పెన్షన్లు, కిలో రూపాయి బియ్యం ఇవ్వడం వంటివి అలవాటు చేసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి స్వయంగా సిఎం చంద్రబాబు వెళ్లడం, పెద్దపెద్ద మీటింగ్‌లు పెట్టడం, చెక్కులు అందించడం దారుణం కాక మరోటి కాదు. ప్రతినెలా ఇవి ఖాతాల్లో నమోదు అవుతాయి. వీటికోసం హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాలు వేసుకుని వెళ్లి చెక్కులు అందించడం దుబారా ఖర్చు కాక మరోటి కాదు. ఇంతగా దుబారా జరుగుతున్న ఎవ్వరూ నిలదీయడం లేదు. దుబారా పథకాలతో ఓట్లు దండుకునే ఎత్తులు తప్ప రాజకీయ నాయకులకు దేశం, రాష్ట్ర, ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పోయింది. దుబారాలపై పరస్పరం విమర్శలు చేసుకోవడం ఫ్యాషన్‌గా మారింది. ఇకపోతే క్వాంటమ్, పోలవరం, అమరావతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు జీఎస్టీ వడ్డింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే మోడీకి కోపం తెప్పించే ఏ పనీచేయక పోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గతంలో మోడీతో పెట్టుకుని ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న అనుభవం ఉంది. ఇకపోతే తాజా గణాంకాల మేరకు రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూలైంది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలకు ఇదే అత్యధికం. 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం వసూలైన నికర జీఎస్టీ రూ.8,860 కోట్లు. గతేడాది జూన్‌లో వచ్చిన రూ.3,910 కోట్ల పన్ను ఆదాయం కంటే ఇది 6.58 శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌లో ఐజీఎస్టీ సెటిల్మెంట్ రూ.1,365 కోట్లు వచ్చింది. వృత్తి పన్ను రూ.29 కోట్ల నుంచి రూ.49 కోట్లకు పెరిగింది. లిక్కర్‌పై వ్యాట్ రూ.61 కోట్ల నుంచి రూ.86 కోట్లకు, పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్ల నుంచి రూ.1,435 కోట్లకు పెరిగింది. ఇవన్నీ బాబు లాంటి వారికి ఆనందం కలిగించేవే. ఎందుకంటే ఆదాయం వస్తే తమ వాటా కూడా వస్తుందన్న ఆనందం. అందుకే బాబు జీఎస్టీపై నోరు మోఎదపడం లేదు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెరగటానికి తోడ్పడింది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఇన్సూరెన్స్‌పై జిఎస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నిర్మలా సీతారామన్ ఈసడించుకున్నారు. నిజానికి ప్రజల సమస్యలను తెలుసుకునే బదులు ఎదురుదాడి చేశారు. అయితే ప్రస్తుతం మధ్యతరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపును అందించ బోతున్నట్లు వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఇదే నిజమైతే దీనిపై చర్చ చేయాలి. ఏయే రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారో గుర్తించాలి. రాష్ట్రాల సీఎంలతో చర్చించాలి. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది. నిజంగా ఇలాంటి ఆలోచన ఉంటే అనేక రంగాలపై పన్ను శాతాన్ని అత్యదికంగా 5శాతానికి తగ్గిస్తే మేలు. ఇకపోతే పన్నుల్లో హేతుబద్దత లేకపోవడం వల్ల చిన్న,మధ్యతరగి ప్రజలు, కంపెనీలు జీఎస్టీ కట్టుకోలేక దివాళా తీస్తున్నారు. వస్తువలపై డబుల్ డబుల్ పన్నులు పడుతున్నాయి. ఉప్పులు, పప్పులపై జిఎస్టీ పడ్డాక కూడా ఇడ్లీ దోశలపై పన్నులు వాయిస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేయలేని దుస్థితి నెలకొంది. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత ఉన్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ ఉన్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా ఉండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమన్నారు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపో యాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వీటిపై పన్నులు అంటే జీఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు.

# వరుస గుండెపోటు మరణాలకు కోవిడ్ వ్యాక్సిన్లతో సంబంధం లేదు

## పరిశోధనల వివరాలు వెల్లడించి ఆరోగ్య మంత్రిత్వ శాఖ

**న్యూఢిల్లీ, జులై 2:** కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. కర్నాటక లోని హసన్ జిల్లాలో వరుస గుండెపోటు మరణాలపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలు వెల్లడించాయి. ఈ మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్లతోఎలాంటి సంబంధం లేదని తమ అధ్యయనాల్లో తేలినట్లు స్పష్టం చేశాయి. మునుపటి అనారోగ్య సమస్యల ప్రభావమే ఆయా వ్యక్తుల మరణాల్లో కీలక అంశమని పేర్కొన్నాయి. ఈమేరకు అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలు, జీవన శైలి, మునపటి అనారోగ్యాలు.. ఇలా ఏవైనా కావొచ్చు‘ అని అధ్యయనాల్లో తెలిపాయి. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేవేనని పునరుద్ఘాటించాయి. ఆధారాల్లేకుండా చేసే ఇలాంటి ప్రచారాలు వ్యాక్సిన్లపై విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తంచేశాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని గుర్తుచేశాయి. 18–45 ఏళ్ల వయసు వారిలో ఆకస్మిక మరణాలు సంభవించడంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్సీడీసీ), ఎయిమ్స్ పరిశోధనలు చేశాయి. 2023 మే–ఆగస్టు మధ్య 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో సర్వే చేశాయి. ఆరోగ్యంగా కన్పించినప్పటికీ 2021 అక్టోబరు నుంచి 2023 మార్చి మధ్య ఉన్నట్టుండి మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత.. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని గుర్తించినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి. ‘భారత్‌లో కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితం, సమర్థవంతమైనవి. వీటివల్ల దుష్ప్రభావాలు చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే కన్పించాయి. గుండె సంబంధిత ఆకస్మిక మరణాలకు అనేక కారణాలు ఉన్నాయి.






# కొన్ని వస్తువులపై జీఎస్టీ తగ్గింపు

## ప్రభుత్వ యోచనలో ఉన్నట్లు సమాచారం

**న్యూఢిల్లీ, జులై 2 :** ఈ ఏడాది ఆదాయ పన్నుల రాయితీల రూపంలో మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కల్పించిన కేంద్ర ప్రభుత్వం మరో చర్యకు సిద్ధమవుతోంది. మధ్యతరగతి, తక్కువ ఆదాయ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వస్తు సేవల పన్ను(జీఎస్‌టీ) తగ్గించాలని భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 12 శాతం జీఎస్టీ స్లాబ్‌ను పూర్తిగా తొలగించం లేదా ప్రస్తుతం 12 శాతం పన్ను విధించబడుతున్న అనేక వస్తువులను దిగువన 5 శాతంలోకి తిరిగి చేర్చడం వంటి వాటి గురించి కేంద్రం ఆలోచిస్తోంది. ఈ అరేంజ్మెంట్ మధ్యతరగతి, ఆర్థికంగా బలహీన వర్గాలు ఉపయోగించే టూత్‌పేస్ట్, టూత్ పౌడర్, డుగులు, కుట్టు యంత్రాలు, ప్రెషర్ కుక్కర్లు మరియు వంటగది పాత్రలు, ఎలక్ట్రిక్ ఐరన్‌లు, గీజర్‌లు, చిన్న సామర్థ్యం గల వాషింగ్ మెషీన్లు, సైకిళ్లు, రూ. 1,000 కంటే ఎక్కువ ధర కలిగిన రెడీమేడ్ దుస్తులు, రూ. 500 నుండి రూ. 1,000 మధ్య ధర కలిగిన పాదరక్షలు, స్టేషనరీ వస్తువులు, టీకాలు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణాలు వంటి వాటి ధరలు తగ్గే అవకాశం ఉంది. మార్పులు అమలు చేయబడితే ఈ వస్తువులు చాలా వరకు తక్కువ ధరలకు వస్తాయి. మరోవైపు, ప్రభుత్వం సరళీకృతమైన, సులభంగా పాటించే జీఎస్టీని కూడా పరిశీలిస్తోంది. అయితే, ఈ చర్యల వల్ల ప్రభుత్వంపై రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల వరకు భారాన్ని మోపుతుందని తెలుస్తోంది. అయితే, వినియోగం పెరిగితే జీఎస్టీ వసూల్లు పెరుగుతాయని కేంద్రం నమ్ముతోంది. మరోవైపు, కేంద్రం ఈ చర్యలకు ఒప్పుకున్నా రాష్ట్రాలు ఏ విధంగా భావిస్తాయనేది చూడాలి. ఉ÷ు కింద, రేటు మార్పులకు కౌన్సిల్ నుండి ఆమోదం అవసరం. ఇప్పటి వరకు జీఎస్టీ కౌన్సిల్ చరిత్రలో ఒకసారి మాత్రమే ఓటింగ్ జరిగింది. ప్రతీ నిర్ణయం కూడా ఏకాభిప్రాయం ప్రకారమే తీసుకుంది. ఈ నెల చివర్లో జరిగే 56వ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వస్తుందని భావిస్తున్నారు.

# మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

## జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర

**ములుగు, జులై 2:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది.మేడారంలో 2026లో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర తేదీలను పూజారులు ఖరారు చేశారు. జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ప్రకటించారు. బుధవారం మేడారంలోని ఎండోన్‌మెంట్ కార్యాలయంలో పూజారులు, పుర ప్రజలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడారు.2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభం అవుతుందని తెలిపారు. 28న బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులను గద్దెలపైకి తీసుకొస్తారని, జనవరి 29వ సాయంత్రం చిలుకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె మీదకు తీసుకొస్తారని తెలిపారు. అదేవిధంగా జనవరి 30వ తేదీన వన దేవతలకు మొక్కులు చెల్లింపులు, జనవరి 31వ తేదీన తల్లుల వన ప్రవేశం ఉంటుందని ప్రకటించారు. అనివార్య కారణాల రీత్యా 2024 జాతర తేదీలను 9 నెలల ముందుగానే ప్రకటించారు. 4 రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తుంటారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందింది.



అహో.. ఏమి రుచి..

ప్రభాత నేటి సాక్షి

TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

గురువారం
3 జూలై 2025

హైదరాబాద్









- 'అమ్మబాట-అంగన్‌వాడీ బాట' కార్యక్రమంలో భాగంగా..
- పిల్లలను ఆకర్షించేందుకు 'రుచికర భోజనం'
- 'బాలామృతం'తోపాటు కిషోర బాలికలకు 'పల్లిచిక్కీలు'.. 'కోడిగుడ్ల' సరఫరా

# అంగన్‌వాడీల్లో ఘుమఘుమలు!



## తెలంగాణ చరిత్రలోనే మొదటిసారి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ!

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** వేసవి సెలవుల అనంతరం తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలు పునః ప్రారంభమయ్యాయి. వేసవి సెలవులు ఎంజాయ్ చేసిన చిన్నారులు మెల్లిగా అంగన్‌వాడీ కేంద్రాల బాట పట్టారు. అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు, హెల్పర్లు కలిసి చిన్నారులకు గ్రాండ్ వెల్కమ్ చెబుతున్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (డాక్టర్ ధనసరి అనసూయ) ఆదేశాల మేరకు లంచ్‌లో 'ఎగ్ బిర్యానీ'ని జగిత్యాల జిల్లాలోని కోరుట్లలో అంగన్‌వాడీ టీచర్ 'సాయీశ్వరీ' బుధవారం చిన్నారులకు వడ్డించారు. ఎగ్ బిర్యానీని చిన్నారులు ఎంజాయ్ చేశారు. తెలంగాణ చరిత్రలోనే మొదటిసారిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ పెట్టడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

### అమ్మమాట- అంగన్‌వాడీ బాట

అంగన్‌వాడీల్లో అడ్మిషన్లు పెంచేందుకు 'అమ్మమాట.. అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అంగన్ వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు 'సాయీశ్వరీ' చెప్పుకొచ్చారు. చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. వారికి అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న విద్య, ఆరోగ్య భద్రత అంశాలను మెరుగుపరుచుకునే లక్ష్యంతో పని చేయాలని సూచించారు.

### తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా...

ఇక తెలంగాణ ప్రభుత్వం చిన్నారులు, మహిళలు,






బాలికలు, యువతుల ఆరోగ్యం, వికాసం కోసం అనేక రకాల కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతిరోజు ఒకే రకమైన భోజనం కాకుండా మెనూలో తెలంగాణ ప్రభుత్వం మార్పులు చేసిందని.. సాధ్యమైన చోట, వీలున్నప్పుడల్లా చిన్నారులకు వెరైటీ ఫుడ్ అందించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్ణయించిందన్నారు. అంగన్‌వాడీలో చిన్నారుల అడ్మిషన్లను, అటెండెన్స్‌ను పెంచడానికి పిల్లల టేస్టుకు అనుగుణంగా ఆహారం వడ్డించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. మంచి ఫుడ్ పెట్టడం ద్వారా చిన్నారులను ఆకర్షించవచ్చని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. ఆట వస్తువులతో పాటు నాణ్యమైన విద్య బోధన, ఆటలు, పోషకాహారం, ఎగ్ బిర్యానీ వంటి వెరైటీ ఫుడ్ సర్వ్ చేయటం ద్వారా చిన్నారులు, తల్లిదండ్రుల్లో అంగన్‌వాడీల పట్ల నమ్మకం పెరుగుతోందన్న భావనలో ప్రభుత్వం ఉందని ఆమె వివరించారు. రాష్ట్రంలో అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని... పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ స్థాయిలో పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటోందని సాయీశ్వరీ వివరించారు.



ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# బాల కార్మికులను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు

## బి ఎస్సై లక్ష్మయ్య.

**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూలై 2:** బాల కార్మికులను పనుల్లో పెట్టుకుంటే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య అన్నారు.బుధవారం ఉదయం 11 గంటల సమయంలో కొత్తపేట తండాకు చెందిన ధనావత్ బాబు తండ్రి శంకర్ బాల కార్మికుడిని పనిలో పెట్టుకుని బాలుడిచేత పిల్లర్ గుంతలు తీపిస్తుండగా ఆపరేషన్ ముస్కాన్ టీం 11 ఇన్చార్జి ఐన బనావత్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తన టీం సభ్యులతో కలిసి అట్టి బాల కార్మికుడిని పని నుండి విముక్తి కలిగించి పనిలో పెట్టుకున్న ధనావత్ బాబుపై చట్టరీత్య చర్యలు తీసుకొనుటకు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయనైనదని ఎవరైనా బాల కార్మికులను ఎటువంటి పనిలో పెట్టుకున్నా వారిపై చట్టారీత్య చర్య తీసుకోబడునని మిర్యాలగూడ మండల గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు

# సౌత్ ఇండియా లీగల్ సెల్ హెడ్ ను కలిసిన..



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 2:** హైదరాబాదులోని ఎన్ ఎస్ యుఐ సౌత్ ఇండియా లీగల్ సెల్ హెడ్ అక్బర్ ను బుధవారం హైదరాబాదులో నారాయణపేట జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు అన్వర్ సాదాత్ కాలవడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

# అడవిని వీడి ప్రజల్లోకి రండి..


## ప్రాణహిత నది పరివాహక ప్రాంతంలో అన్నలకు బహిరంగ లేఖలు



**నేటి సాక్షి,వేమనపల్లి :** మావోయిస్టు అక్కల్లారా అన్నలారా మీరు నమ్మిన సిద్ధాంతాలు ఎక్కడున్నాయి .ఇప్పటికైనా అడవిని వీడి ప్రజల్లోకి రండి అంటూ నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాణహిత నది పరివాహక ప్రాంతాలైన సుంపుటం, జాజులపేట, కల్లంపల్లి, ముక్కుడుగూడెం, గ్రామాలలోని కాల్వట్, మిషన్ భగీరథ గేట్ వాల్, పలు ప్రదేశాల్లో మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజాఫ్రంట్ తెలంగాణ పేరుతో పోస్టర్లు బుధవారం దర్శనమిచ్చాయి. ఈ లేఖల్లో నక్సల్స్ జనజీవనంలో కలవాలంటూ కోరుతున్నట్లుగా పేర్కొన్నారు. మీ 40 ఏళ్ల నాటి ఉద్యమ బాట ప్రజా ధారణ లేక మోడు వారిన బీడు భూమిగా మారిందని," ఆయుధాలు మాకొద్దు...ప్రజా దారణ ముద్దు"అని నినాదాలతో వెలసిన పోస్టర్లు దర్శనమిచ్చాయి. తక్షణమే సమాచారం అందుకున్న నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అడగగా ఎవరు వేశారో తమకు తెలియదని చెప్పడంతో పోస్టర్లు అంటించిన వారి వివరాల కోసం పోలీసులు గాలింపులు చర్యలు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మావోయిస్టులారా అటవీ ప్రాంతాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలవండి మీకు ప్రభుత్వం నుంచి అనేక సంక్షేమ పథకాలు అందించి మీ జీవన శైలిని మార్చేందుకు పోలీసులు అన్ని రకాలుగా సహకరిస్తామని మీరు మారి మీ పిల్లలతో మీ కుటుంబాలతో హాయిగా ప్రజల్లోకి వెళ్ళి బతకాలని పేర్కొన్నారు

# జలకళ సంతరించుకుంటున్న ప్రాజెక్టు

## 21 ఫీట్లకు చేరిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం



**నేటి సాక్షి,దేవరకద్ర, జులై 02:** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ భారీ నీటిపారుదల ప్రాజెక్టులో బుధవారం నీటిమట్టం 21 ఫీట్లకు చేరింది. గత కొన్ని రోజులుగా జూరాల నుండి కృష్ణా జలాలను కోయిల్ సాగర్ కు తరలిస్తుండడంతో ప్రాజెక్టులో నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రాజెక్టులోకి కృష్ణా జలాలు తరలిస్తుండటంతతో కోయిల్ సాగర్ కు జలకళ వచ్చింది. దీంతో వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు కోయిల్ సాగర్ ను చూడడానికి ప్రాజెక్టు వద్దకు తరలివస్తున్నారు. దీంతో ప్రాజెక్టు నీటితో కలకళలాడుతుంది.

# ఆత్మీయ సన్మాన మహోత్సవం

**నేటి సాక్షి,నారాయణపేట, జులై 2:** మరికల్ మండల వనరుల కేంద్రం మరికల్ నందు ఎంఈఓ గా పనిచేసి రిటైర్ అయినటువంటి శ్రీ మనోరంజని మేడం గారికి, ఆమె చేసినటువంటి సేవలను కొనియాడుతూ మండలంలోని అందరూ ఉపాధ్యాయులు ఘనంగా మెమొంటో, శాలువాలతో సత్కరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ల, ఉపాధ్యాయ సంఘాలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్ట్ షాపు లాగా షాడో గృహ నిర్మాణ సంస్థ కార్యాలయాలు




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా :** రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలంలో నల్లగుట్ట పల్లి గ్రామంలో బి రాచపల్లి బోర్డు లేని గృహ నిర్మాణ సంస్థ ఆఫీస్ లో యదేచ్ఛగా బెల్ట్ షాప్ లాగా నిర్వహిస్తున్న సదరు మండల స్థాయి అధికారి...... ఇతన్ని సాకుగా చేసుకొని ఏటీఎం లాగా గృహ నిర్మాణ సంస్థ నిధులను విత్ డ్రా చేసుకుంటున్న స్థానిక ప్రజాప్రతినిధులు. మండలంలో గృహ నిర్మాణ సంస్థ ఆఫీస్ ఎక్కడ ఉందని ఆందోళన చెందుతున్న మండల ప్రజలు. ప్రజలకు అందుబాటులో లేకుండా ఊరు బయట రాజు పల్లెలో ఒక ఇంటిలో బోర్డు లేకుండా, పత్రికా ప్రకటన లేకుండా, జిల్లాస్థాయి అధికారుల నుంచి పరిమిషన్ లేకుండా నిర్వహించడం అంతర్యం ఏమిటి...? అక్కడ 24 గంటలు షాడో ప్రజాప్రతినిధులతో సంబంధిత అధికారి మద్యం సేవిస్తూ.... ఆ శాఖ లబ్ధిదారులు ఎవరైనా ఆఫీసు దగ్గరికి వెళితే ఈ షాడో ప్రజా ప్రతినిధులను సపోర్ట్ చేసుకొని వారితో మాట్లాడే సంభాషణ వల్గర్ గా మరియు అసభ్య రహితంగా ఉందని స్థానికులు గుసగుసమంటున్నారు. ఎవరైనా అటుగా వెళ్లిన ప్రజలు పట్టపగలు ఏంటి అవతారం అని ప్రశ్నించగా మా ఆఫీసు మా ఇష్టం, మీరు వచ్చిన పని చూసుకొని నోరు మూసుకొని వెళ్ళండి అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్టూ సమాచారం. ఇదే మండలంకు వచ్చినప్పటి నుంచి ఈ షాడో ప్రజాప్రతినిధులను తన గుప్పెట్లో పెట్టుకుని శాఖపరమైన నిధులను పంచి పెడుతూ చాలా అవినీతికి పాల్పడుతున్నట్టు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇతన్ని స్థానచలనం చేయడానికి కూడా జిల్లా స్థాయి అధికారులు భయపడుతున్నట్టు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్య తీసుకుని మండల పరువును కాపాడాలని ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కోరుకుంటున్నారు.

# చిరు వ్యాపారస్తులకు న్యాయం చేయాలి

## శ్రీవారి మెట్లు కి వ్యాపారస్తులపై దాడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** శ్రీవారి మెట్లు చిరు వ్యాపారస్తులపై దాడి చేసిన 3 మరియు 5 సెక్టార్ ఏవీఎస్ ఓ లు మరియు టూ టౌన్ సిఐల పై చర్య తీసుకోవాలని కోరుతూ.. సిఐటియు జిల్లా కార్యదర్శి జయచంద్ర ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర మాట్లాడుతూ శ్రీవారి మెట్టు చిరు వ్యాపారస్తులు తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన భవనం ఎదురుగా గత 317 రోజుల నుంచి తమకు లైసెన్స్ ఇవ్వాలని, న్యాయమైన కోరికలను తీర్చాలని కోరుతూ నిరసన దీక్ష చేయడం మీకు తెలుసు.శ్రీవారి మెట్లు కాలినడిక వున్నా భక్తులు నమ్ముకొని గత 25 సంవత్సరాల నుండి మెట్ల పైనే చిరుబండారాలో లైన కొబ్బరినీళ్లు మజ్జిగ బరువులు ఓఆర్ఎస్ లు ఫ్లూటీలు పండ్ల రసాలు మామిడికాయలు ఇలాంటివి అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారు. అయితే ఈ మధ్యకాలంలో బతుకు తెరువు కొరకు శ్రీవారి మెట్ల పైన వ్యాపారం చేస్తున్న కే మోహన్, జి ప్రకాష్, జై శ్రీనివాసులు, డి భార్గవ్, జె శేఖర్ అనే వారిపై మూడో సెక్టార్ ఏవీఎస్ఓ సైలేంద్ర గారు టూ టౌన్ సిఐ శ్రీరాములు గారు ఐదో సెక్టార్ రమేష్ గారు కింద వ్యాపారం చేస్తున్న వారిని తీసుకెళ్లి వాళ్ళ దగ్గర ఉన్న డబ్బులు మోటారు వెహికల్స్ సెల్ ఫోన్లు తీసుకొని వాళ్ళ దగ్గర పెట్టుకోవడం జరిగింది . ఇవి నిత్యకృతంగా మారిపోయినాయి. అయితే 1-7-2025 యధావిధిగా అక్కడ వ్యాపారం చేస్తున్న పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి అతి దారుణంగా టైర్లతో కొట్టి బూటు కాళ్లతో తన్ని తీవ్రంగా గాయపరిచినారు. కే మోహన్ అనే యువకుడ్ని మోకాలు పైన కొట్టడం వల్ల తీవ్రంగా గాయపడి సక్రమంగా నడవలేని పరిస్థితిలో ఉన్నాడు. అదేవిధంగా మిగతా వాళ్ళను కూడా అరచేతులపైన, తొడల భాగంలో బూటు కాళ్లతో తన్ని దారుణంగా పోలీస్ స్టేషన్లో బూతులు తిడుతూ,హింసించడం జరిగింది కాబట్టి ఈ ఘటన పైన విచారణ జరిపించి బాధ్యుల పైన చర్యలు తీసుకొని శ్రీవారి మెట్లు చిరు వ్యాపారస్తులకు న్యాయం చేయాలని కోరుతున్నాము. ఈ సమావేశంలో చిట్టిబాబు మధు యుగంధర్ ప్రకాష్ చిరంజీవి మల్లీ మూర్తి పెంచలయ్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.....

# పాఖాల తూముల గేట్లు ఎత్తి నీటిని విడుదల

## నీటిని విడుదల చేసిన నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**నేటి సాక్షి, ఖానాపూర్, జూలై 2 :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలంలోని పాఖాల తూముల గేట్లను ఎత్తి రబీ సీజన్ కు బుధవారం నీటిని విడుదల చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలువలలోని చెత్త,చెదారాన్ని నిధులు కేటాయించి తొలగించడం జరిగిందని,వచ్చే సీజన్ వరకు మిగిలిపోయిన కాలువల లైనింగ్ కొరకు నిధులు విడుదల చేయించి చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.జానయ్య మాట్లాడుతూ రబీ సీజన్ పంట కోత దశకు చేరుకొనే నాటికి జూన్ మాసం రావడంతో అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోతున్నారని గ్రహించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గత నెలలో రైతులు,వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో సమావేశం నిర్వహించి రైతుల నుండి అభిప్రాయాలు సేకరించి,రైతుల కోరిక మేరకు ఆగస్టు నెలలో కాకుండా జులై నెలలోనే పాకాల నీటిని అందిస్తే ఈ సమస్య ఉత్పన్నం కాదని తెలపడంతో ఈ రోజు చెప్పిన ప్రకారం జూలైలోనే నీటిని విడుదల శుభ పరిణామం అని, ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్. వెంకట నారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఇరిగేషన్ ఈఈ సుదర్శన్, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో 'సుపరిపాలనలో తొలి అడుగు

## కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని , తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ ఎన్నికలకు ముందు "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" ఈరోజు "సుపరిపాలనతో తొలి అడుగు" తో మీ ముందుకువచ్చి కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాది పరిపాలనపై చంద్రగిరి ఎమ్మెల్యే గా పులివర్తి నాని ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం కాలం పూర్తి చేసి పంచాయతీ ప్రజలకు సేవలు అందించారని ఆరా తీశారు అనంతరం ఉమ్మడి మంగళం పంచాయతీలోని సుమారు 27 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డును ఎమ్మెల్యేపులివర్తి నాని ,తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను ఎమ్మెల్యే తుడా చైర్మన్ ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు ఉమ్మడి మంగళం పంచాయతీలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు అదేవిధంగా ఇప్పటి వరకు 972 కు పైగా పనులతను సుమారు 650 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మహిళల కళ్ళల్లో ఆనందం సంతృప్తినిస్తుంది నన్నారు గత వైసిపి పాలనలో చేసిన దౌర్జన్యాలు , దోపిడీలు, అక్రమాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వైసిపి పాలకులు ఉమ్మడి మంగళం పంచాయతీలో యువతను గంజాయి కి బానిసలు చేసి వారి జీవితాలు నాశనం చేశారని తెలిపారు కూటమి ప్రభుత్వం రాకతో ప్రజా పాలన కొనసాగిస్తూ పంచాయతీలోని దీర్ఘకాలిక సమస్యలను పూర్తి చేస్తూ పంచాయతీ ప్రజల కళ్ళల్లో ఆనందం చూపిస్తున్నాం రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు గారి పాలనలో అభివృద్ధి పదం వైపు పయనించేలా చేస్తున్నారు.చంద్రగిరి నియోజకవర్గంలో ఏడాది కాలంలోనే ఎనలేని అభివృద్ధిని చేసి చూపుతున్నామతున్నామన్నారు గత వైసిపి పాలనలో నోటి ,కాగితపు లెక్కలు .... కంటికి కనిపించని అభివృద్ధి .... కానీ నేటి కూటమి పాలనలో కళ్ళకు కనిపించే అభివృద్ధి చేసి చూపుతున్నాం.ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా నిర్భయంగా నా దృష్టికి తీసుకురండి... ప్రజా సంక్షేమం,శ్రేయస్సే మాకు ముఖ్యమని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు పంచాయతీలో త్రాగునీరు, డ్రైనేజీ కాలువలు ఇంకా కొన్ని సమస్యలు నా దృష్టికి వచ్చాయివాటిని వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధిని ఎవరు అడ్డుకోలేరు....... పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపుతామని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువత పాల్గొన్నారు.

# 3 మార్పులతో బరిలోకి టీమిండియా

## టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్..

బర్మింగ్ హామ్ లో ఇంగ్లాండ్ తో జరుగుతున్న రెండో టెస్టులో భారత్ ఫస్ట్ బ్యాటింగ్ చేయనుంది. బుధవారం ఎడ్జ్ బాస్టన్ లో ప్రారంభమైన ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్.. మరోసారి టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. తొలి టెస్టులో ఓడిపోయి నిరాశలో ఉన్న భారత్ ఈ మ్యాచ్ లో కొన్ని మార్పులు చేసింది. నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్ జట్టులోకి వచ్చారు. మరోవైపు తొలి టెస్టులో గెలిచి సమరోత్సాహంతో ఉన్న ఇంగ్లాండ్ ఎలాంటి మార్పులు లేకుండానే బరిలోకి దిగుతోంది. మరోవైపు ఈ మైదానంలో ఇప్పటివరకు ఒక్క విజయాన్ని కూడా భారత్ సాధించలేదు. దీంతో ఈ రికార్డును తిరగరాసి, సిరీస్ సమం చేయాలని భావిస్తోంది. ఈ మ్యాచ్ లో భారత్ చేసిన మూడు మార్పులను గమనించినట్లయితే, బ్యాటింగ్ బలాన్ని మరింతగా పెంచింది. తొలి టెస్టులో ఆడిన జస్ ప్రీత్ బుమ్రా, శార్దూల్ ఠాకూర్, సాయి సుదర్శన్ స్థానాల్లో ఆకాశ్ దీప్ సింగ్, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ లను జట్టులోకి తీసుకుంది. దీంతో ఎనిమిదో నెంబర్లో బాగా బ్యాటింగ్ చేయగల సుందర్ జట్టులోకి వచ్చాడు. అయితే ఒక పేసర్ స్థానంలో స్పిన్నర్ తీసుకున్నట్లయింది. అలాగే తొలి టెస్టులో ఎదురైన బ్యాటింగ్ కొల్లాప్స్ కు సమాధానం కూడా దొరికినట్లయ్యిందని పలువురు పేర్కొంటున్నారు. ఈ మ్యాచ్ లో భారత్ కేవలం ఇద్దరు నికార్సైన పేసర్లు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణలతో బరిలోకి దిగుతోంది. అయితే బుమ్రాలాగా వీరు నమ్మకస్తులు కారు. ఎప్పుడెలా ఆడతారో ఎవరూ



చెప్పలేరు. అలాగే మూడో పేసర్ గా నితీష్ ఆడతాడు. ఈ క్రమంలో పటిష్టమైన ఇంగ్లాండ్ ను పేస్ దళం ఎలా నిలువరిస్తుందో చూడాలి. ఇక స్పిన్నర్లలో సుందర్ ను తీసుకోవడం ఆశ్చర్యం కలిగించింది. అంతా కుల్దీప్ యాదవ్ ను తీసుకుంటారని అనుకుంటుండగా, సుందర్ ను తీసుకుని టీమ్ మేనేజ్మెంట్ చిన్నపాటి షాకిచ్చారు. ఏదేమైనా ఈ మ్యాచ్ లో ఇద్దరు స్పిన్నర్లు రవీంద్ర జడేజా, సుందర్లతో బరిలోకి దిగుతోంది. అయతే ఈ పిచ్ స్పిన్నర్లకు ఏమాత్రం సహకరిస్తుందో చూడాలి. మరోవైపు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుని, ఛేజింగ్ పై తనకున్న మక్కువను మరోసారి స్టోక్స్

## బుమ్రాకు ఎందుకు విశ్రాంతి ఇచ్చారు

### మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ఆగ్రహం

ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్ నుంచి టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి కల్పించడంపై మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. కీలకమైన ఈ మ్యాచ్‌లో బుమ్రా ఆడాల్సిందని అభిప్రాయపడ్డాడు. విశ్రాంతి తీసుకునే ఆప్షన్ జస్‌ప్రీత్ బుమ్రాకు ఇవ్వద్దన్నాడు. బుమ్రా విశ్రాంతిని కెప్టెన్ శుభ్‌మన్ గిల్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నిర్ణయించాలని సూచించాడు. తొలి టెస్ట్ అనంతరం వారం రోజుల విశ్రాంతి లభించిన తర్వాత కూడా మళ్లీ రెస్ట్ ఎందుకు? అని ప్రశ్నించాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగింది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి కల్పించగా.. ఐపీఎల్ స్టార్ సాయి సుదర్శన్, పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్‌పై వేటు పడింది. వీరికి బదులు వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాశ్ దీప్ బరిలోకి దిగారు. వర్క్‌లోడ్ నేపథ్యంలో ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లే ఆడుతానని బుమ్రా ముందే



చెప్పాడు. దాంతోనే అతనికి రెండో టెస్ట్ నుంచి విశ్రాంతి కల్పించారు. మూడో టెస్ట్ జరిగే లార్డ్స్ మైదానం పరిస్థితులు బుమ్రా బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటాయని, దాంతో అతనికి రెస్ట్ ఇచ్చామని టాస్ సందర్భంగా శుభ్‌మన్ గిల్ తెలిపాడు. అయితే టీమిండియా నిర్ణయాన్ని రవి శాస్త్రి తప్పుబట్టాడు. సాయి సుదర్శన్‌ను తప్పించడంతో పాటు కుల్దీప్ యాదవ్ ఆడించకపోవడంపై కూడా అసహనం వ్యక్తం చేశాడు. 'టీమిండియాకు ఇది చాలా కీలకమైన మ్యాచ్. తొలి టెస్ట్ అనంతరం వారం రోజుల విశ్రాంతి లభించింది. రెస్ట్ తీసుకునే నిర్ణయాన్ని బుమ్రా చేతుల్లోంచి తీసుకోవాలి. తుది జట్టులో ఎవరు ఉండాలనేది కెప్టెన్, కోచ్ నిర్ణయించాలి. ఈ సిరీస్ పరంగా ఇది చాలా ముఖ్యమైన మ్యాచ్. ఈ మ్యాచ్‌లో బుమ్రా బరిలోకి దిగాల్సింది. లార్డ్స్ మ్యాచ్ కంటే ఈ మ్యాచ్‌లో బుమ్రా ఆడటం టీమిండియాకు కీలకం. తొలి టెస్ట్ ఓటమి తర్వాత టీమిండియా ఎదురుదాడికి దిగాల్సింది. ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను 1-1తో సమం చేయాలి. ఆ తర్వాత బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాల్సింది. ఇటీవల రికార్డ్ పరంగా కూడా ఈ మ్యాచ్ టీమిండియాకు చాలా కీలకం. ఎందుకంటే న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌లు ఓడిన టీమిండియా.. ఆస్ట్రేలియా చేతిలోనూ మూడు టెస్ట్‌ల్లో ఓటమిపాలైంది. ఇక్కడ తొలి మ్యాచ్‌ను చేజార్చుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో గెలుపు బాట పట్టాల్సిన అవసరం ఉంది. కానీ టీమిండియా మాత్రం తమ వరల్డ్ బెస్ట్ పేసర్‌ను విశ్రాంతి పేరిట బయట కూర్చోబెట్టింది. ఈ నిర్ణయం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. సాయి సుదర్శన్ తప్పించడం కూడా షాక్‌కు గురిచేసింది. తొలి టెస్ట్‌లో అతను బాగానే ఆడాడు. పాపం సాయి సుదర్శనతో పాటు కుల్దీప్ యాదవ్ చోటు కోసం వేచి చూడాల్సిందే.' అని రవి శాస్త్రి పేర్కొన్నాడు.

## భారత ఫుట్‌బాల్ కోచ్‌పై వేటు!

భారత ఫుట్‌బాల్ టీమ్ వరుస పరాజయాల నేపథ్యంలో హెడ్ కోచ్ మనోలో మార్క్వెజ్ తన పదవికి రాజీనామా చేశాడు. ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్(ఏఐఎఫ్‌ఎఫ్) అంగీకరంతోనే మార్క్వెజ్ తన బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. ఏఎఫ్‌సీ ఆసియా కప్ 2027 క్వాలిఫయర్ మ్యాచ్‌లో భారత్ 0-1 తేడాతో హాంకాంగ్ చేతిలో ఓటమిపాలైంది. ఈ ఘోర పరాజయం ఎదురైన కొద్ది రోజులకే మార్క్వెజ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకోవడం గమనార్హం. గతేడాది జూన్‌లో ఫుట్‌బాల్ కోచ్‌గా మార్క్వెజ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఒప్పందం ప్రకారం అతనికి ఇంకా ఏడాది సమయం ఉన్నా.. వరుస పరాజయాల నేపథ్యంలో తప్పుకున్నాడు. అతని అభ్యర్థనను భారత ఫుట్‌బాల్ సమాఖ్య అంగీకరించింది. ఈ విషయాన్ని ఏఐఎఫ్‌ఎఫ్ డిప్యూటీ సెక్రటరీ సత్యనారయణ ధృవీకరించారు. 'కోచింగ్ బాధ్యతల నుంచి తప్పుకుంటానని మార్క్వెజ్ చేసిన అభ్యర్థనను ఏఐఎఫ్‌ఎఫ్ అంగీకరించింది. ఎలాంటి ఆర్థికరమైన చిక్కులు తలెత్తకుండా పరస్పర అంగీకారంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే భారత ఫుట్‌బాల్ కోచ్ పదవి కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తాం.'అని సత్యనారయణ పీటీఐకి తెలిపారు. ఏఎఫ్‌సీ ఆసియా కప్ 2027 క్వాలిఫయర్ మ్యాచ్‌లో ఓటమి తర్వాత మార్క్వెజ్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. 'ఈ ఓటమి తీవ్రంగా బాధించింది. ఈ ఓటమితో డ్రెస్సింగ్ రూమ్ స్మశానంలా మారింది. అయితే ఈ టోర్నీకి అర్హత సాధించే అవకాశాలు ఇంకా భారత జట్టుకు ఉన్నాయి. మా ఆటగాళ్ల ప్రదర్శన తీవ్ర నిరాశకు గురి చేసింది. నాకు చాలా కోపం వస్తుంది. నాకు మాటలు రావడం లేదు.'అని మార్క్వెజ్ ఆవేదన వ్యక్తం చేశాడు. మార్క్వెజ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్.. 8 మ్యాచ్‌ల్లో ఒకే ఒక్కటి గెలిచింది. ప్రస్తుతం భారత ఫుట్‌బాల్ టీమ్ గడ్డు కాలం ఎదుర్కొంటుంది. గతేడాదిగా జట్టు ప్రదర్శన అధ్వాన్నంగా మారింది. గతేడాది ఖతర్ వేదికగా జరిగిన ఏఫ్‌సీ ఆసియా కప్ 2024లో గ్రూప్ స్టేజ్ నుంచే భారత్ నిష్క్రమించింది. ఈ టోర్నీలో ఒక్క గోల్ కూడా చేయలేకపోయింది. 2023లో ఫిఫా ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 99వ స్థానంలో ఉన్న భారత్.. పేలవ ప్రదర్శనతో ప్రస్తుతం 127వ స్థానానికి పడిపోయింది. మాజీ హెడ్ కోచ్ ఇగోర్ స్టిమాక్ ఆధ్వర్యంలో 2023 నవంబర్‌లో కువైట్‌పై విజయం సాధించిన తర్వాత భారత ఫుట్‌బాల్ టీమ్ మళ్లీ విజయం సాధించలేదు. భారత దిగ్గజ ఫుట్‌బాల్ ప్లేయర్ సునీల్ ఛెత్రి రిటైర్మెంట్ వెనక్కి తీసుకొని తిరిగి జట్టులోకి వచ్చినప్పటికీ, అది జట్టు అదృష్టాన్ని మార్చలేకపోయింది.



## టెస్టు ర్యాంకింగ్స్‌లో పంత్ కెరీర్ అత్యుత్తమ స్థానం



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ రిషభ్ పంత్ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. బుధవారం రిలీజైన టెస్టు ర్యాంకింగ్స్‌లో పంత్ కెరీర్ అత్యుత్తమ స్థానం దక్కించుకున్నాడు. ప్రస్తుతం 801 రేటింగ్స్‌తో పంత్ ఆరో స్థానంలో ఉన్నాడు. ఇక భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (851 రేటింగ్స్) నాలుగో ప్లేస్‌లో ఉండగా, ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ (889 రేటింగ్స్) అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. కాగా, టెస్టు బ్యాటర్లలో టాప్ 10లో జైస్వాల్, పంత్ ఇద్దరే ఉన్నారు. మరోవైపు ఇటీవల వెస్టిండీస్‌పై రెండు హాఫ్ సెంచరీలు సాధించిన ఆస్ట్రేలియా డాషింగ్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ తాజా ర్యాంకింగ్స్‌లో టాప్ 10లోకి దూసుకొచ్చాడు. మూడు స్థానాలు మెరుగుపర్చుకొని, 756 రేటింగ్స్‌తో హెడ్ ప్రస్తుతం 10వ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. బౌలింగ్ విభాగంలో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా 907 రేటింగ్స్‌తో అగ్రస్థానంలోనే ఉన్నాడు. ఇటీవల ఇంగ్లాండ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లతో రాణించిన బుమ్రా అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. టాప్ 10లో టీమ్‌ఇండియా నుంచి బుమ్రా ఒక్కడే ఉండడం గమనార్హం. స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా మూడు స్థానాలు దిగజారి, 13వ స్థానంలో కొనసాగుతున్నాడు.

టెస్టుల్లో టాప్ 5 బ్యాటర్లు
జో రూట్ (ఇంగ్లాండ్)- 889 రేటింగ్స్
హ్యారీ బ్రూక్ (ఇంగ్లాండ్)- 874 రేటింగ్స్
కేన్ విలియమ్సన్ (న్యూజిలాండ్)- 867 రేటింగ్స్
యశస్వీ జైస్వాల్ (భారత్)- 851 రేటింగ్స్
స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా)- 816 రేటింగ్స్



టాప్ 5 టెస్టు బౌలర్లు
జస్ప్రీత్ బుమ్రా (భారత్)- 907 రేటింగ్స్
కగిలో రబాడ (సౌతాఫ్రికా)- 859 రేటింగ్స్
పాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా)- 846 రేటింగ్స్
జోష్ హేజిల్?వుడ్ (ఆస్ట్రేలియా)- 817 రేటింగ్స్
నొమన్ అలీ (పాకిస్థాన్)- 806 రేటింగ్స్





## సెప్టెంబర్ 5న ఆసియాకప్ 2025 ప్రారంభం!

ఆసియా కప్ 2025లో ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సెప్టెంబర్ 4 లేదా 5న టోర్నీలో ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఇక ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్.. సెప్టెంబర్ 21న జరగనుంది! ఈ టోర్నీ తటస్థ వేదిక యూఏఈలో జరుగుతుంది! భారత్ - పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్.. సెప్టెంబర్ 7న దుబాయ్‌లో జరగనున్నట్లు సమాచారం. ఈ టోర్నీ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్తతల మధ్య సందిగ్ధంలో మారిన ఆసియా కప్ 2025పై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ టోర్నీలో త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ మేరకు ఈ ఏడాది సెప్టెంబర్ 4 లేదా 5న ఈ టోర్నీకి తెరలేవనున్నట్లు తెలుస్తోంది. ఇక ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 21న జరగనున్నట్లు సమాచారం. ఆసియా కప్ 2025లో భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్.. సెప్టెంబర్ 7న దుబాయ్‌లో జరగనున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఆసియా కప్ 2025కు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. కానీ భారత్-పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, ఈ టోర్నమెంట్‌ను తటస్థ వేదికైన యూఏఈలో నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్ణయించినట్లు తెలుస్తోంది. గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సమయంలో కుదిరిన ఒప్పందం ప్రకారం, భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికలపై జరుగుతాయి. ఇదే రూల్‌ను ఆసియా కప్‌లో కూడా ఫాలో కానున్నారు. భారత్ వేదికగా 2026లో టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఈ నేపథ్యంలో దానికి సన్నాహకంగా ఆసియా కప్ 2025ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. ఈ ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, యూఏఈ జట్లు పాల్గొంటాయి. గ్రూప్ దశ, సూపర్ ఫోర్, ఆపై ఫైనల్ మ్యాచ్‌లతో ఈ టోర్నమెంట్ జరగనున్నట్లు సమాచారం. భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉంటాయని, దీంతో అభిమానులు కనీసం 2 సార్లు ఈ దాయాదుల పోరును చూసే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే జరిగితే సెప్టెంబర్ 14న మరోసారి భారత్, పాక్ తలపడతాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల మధ్య కొన్నేళ్లుగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. కేవలం ఐసీసీ టోర్నీలు, ఆసియా కప్‌లో మాత్రమే తలపడుతున్నాయి. కానీ పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ - పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. దీంతో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ ఉండకపోవచ్చని అంతా భావించారు. కానీ ఏసీసీ చొరవ.. ప్రసారకర్తలు, స్పాన్సర్‌ల విజ్ఞప్తి మేరకు ఈ టోర్నీలో పాల్గొనాలని భారత డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

## నెలకు రూ.4 లక్షలు చెల్లించాల్సిందే!

### షమీకి షాకిచ్చిన హైకోర్టు



టీమ్‌ఇండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి కలకత్తా హైకోర్టు బిగ్? షాకిచ్చింది. తన విడిపోయిన భార్య హసీన్ జహాన్?కు భరణంగా నెలకు రూ.4 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. 2018లోనే భరణం హసీన్ కోసం కోర్టును ఆశ్రయించారు. అప్పట్నుంచి ఈ వ్యవహారంపై వాదనలు జరగ్గా, ఈ మేరకు కలకత్తా హైకోర్టు తాజాగా తీర్పునిచ్చింది. అయితే ఇందులో రూ.1.50 లక్షలు తన మాజీ భార్య హసీన్?కు, రూ.2.50 లక్షలు తన కూతురు ఐరాకు వ్యక్తిగత ఖర్చులు, ఇతర అవసరాలు వెళ్తుందని కోర్టు తీర్పులో పేర్కొంది. అయితే షమీ- హసీన్? దాదాపు ఏడేళ్ల నుంచి విడివిడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో తాజా తీర్పు 2018 ఏడేళ్ల నుంచే వర్తిస్తుందని తెలిపింది. ఈ లెక్కన షమీ గత ఏడేళ్ల నుంచి నెలకు రూ.4 లక్షల చొప్పున భరణం చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తం దాదాపు రూ.3.36 కోట్లు అవుతుంది. అయితే హసీన్ పిటిషన్?పై గతంలో విచారణ జరిపిన జిల్లా సెషన్స్ కోర్టు షమీ నెలకు రూ. 50 వేలు (భార్యకు), రూ. 80 వేలు (కుమార్తెకు) చెల్లించాలని ఆదేశించింది. కానీ, ఈ తీర్పుపై హసీన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. కుమార్తె భవిష్యత్ అవసరాల దృష్ట్యా భరణం నెలకు రూ.10 లక్షలు కావాలంటూ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సైతం ఆమె పిటిషన్?ను పరిగణలోకి తీసుకుంది. ఇక షమీ ఆదాయం దృష్టిలో ఉంచుకొని, హసీన్?కు భరణాన్ని పెంచాలని నిర్ణయించి, తాజాగా తీర్పు వెలువరించింది. అలాగే ఈ కేసును ఆరు నెలల్లోగా పరిష్కరించాలని కింది కోర్టుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కాగా, మహ్మద్ షమీ-హసిన్ జహాన్ 2014లో వివాహం చేసుకున్నారు. ఈ జంటకు 2015లో ఐరా జన్మించింది. ఆ తర్వాత షమీ, జహాన్?కు మధ్య మనస్పర్థలు పెరిగాయి. ఈ నేపథ్యంలో షమీపై జహాన్ 2018లో గృహహింస కేసు సైతం పెట్టింది. అప్పట్నుంచి వీరిద్దరూ విడివిడిగా ఉంటున్నారు. కూతురు ఐరా కూడా హసీన్ దగ్గరే ఉంటోంది.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# నెగెటివ్ ప్రచారానికి చెక్

## మంచు విష్ణును ఫాలో అవుతానన్న దిల్ రాజు



నెగెటివ్ ట్రోలింగ్‌ని, ఫేక్ రివ్యూస్‌ని అరికట్టడంలో మంచు విష్ణుని ఫాలో అవుతాం అని ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు.. 'కన్నప్ప' మూవీ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం చాలా ఉ పయోగపడేదని అభినందించాడు. ఇకపై మేము కూడా అదే ఫాలో అవుతామని చెప్పారు. మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్‌కి రెండు రోజుల ముందే మంచు విష్ణు ఓ హెచ్చరికను జారీ చేశారు. 'కన్నప్ప' సినిమాని టా ర్గెట్‌గా చేసుకొని కావాలని ఎవరైన నెగెటివ్‌గా పోస్టులు పెట్టిన, వ్యక్తిగత టార్గెట్ చేసిన.. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ పరువుకు భంగం కలిగిస్తే కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరిస్తూ పబ్లిక్ కాషన్ నోటీస్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చింది. రిలీజ్ తర్వాత ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్ పెద్దగా జరగలేదు. ట్వీటర్‌లో సినిమాపై, మంచు ఫ్యామిలీపై నెగెటివ్ పోస్ట్‌లు పెట్టలేదు. సినిమాకు విమర్శల కంటే ప్రశంసలే ఎక్కువగా వచ్చాయి. అయితే ఈ విషయంలో దిల్ రాజు విష్ణు పద్ధతికి ఫిదా అయ్యారు..ఆయన నిర్మించిన తాజా చిత్రం 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. నెగెటిట్ ట్రోలింగ్‌పై స్పందించారు.. ' 'కన్నప్ప చిత్రబృందం మంచి నిర్ణయం తీసుకుంది. రిలీజ్‌కు ముందే అలా ఒక హెచ్చరిక జారీచేసింది.. దీంతో ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్, పైరసీ తగ్గిపోతుంది. అలా అని రివ్యూస్‌ని ఆపడం మా ఉద్దేశం కాదు. రివ్యూస్ రాయండి. కానీ రాసే ముందు ఒక్కసారి ఆలోచించండి. సినిమాపై కావాలని నెగెటివ్‌గా రాస్తే.. ఎక్కువగా నష్టపోయేది నిర్మాత మాత్రమే. హీరోలు, దర్శకులు ఈ సినిమా కాకపోతే మరో సినిమాతో హిట్ కొడతారు. కానీ నిర్మాత అయితే ఆ సినిమాకు డబ్బులు పోగొట్టుకోవాల్సిందే కదా? అది దృష్టిలో పెట్టుకొని జన్యూన్‌గా రివ్యూస్ ఇవ్వండి. దయచేసి హెల్ప్ చేయకపోయినా పర్లేదు ..డ్యామేజ్ మాత్రం చేయద్దు' అని దిల్ రాజు విజ్ఞప్తి చేశాడు.



# రామాయణం ఫస్ట్ పార్ట్ షూట్ పూర్తి

## నేడు గ్లింప్స్ విడుదల అంటూ ప్రచారం

బాలీవుడ్‌లోని ప్రముఖ దర్శకుల్లో ఒకరైన నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్-ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' .తొలి భాగం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతుంది. ఇందులో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనుండగా, కన్నడ రాక్‌స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనుందన్న వార్తలు వెలువడుతున్నాయి. తాజాగా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా యూనిట్ కేక్ కట్ చేస్తూ జరుపుకున్న సంబరాలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తయినందున, సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోను జూలై 3న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ఈవెంట్‌కు టీమ్ మొత్తం హాజరుకానున్నారు. బెంగళూర్‌లో జరగనున్న ఈ కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిత్రంలో లక్ష్మణుడిగా రవి దూబే కనిపించనుండగా, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, హనుమాన్‌గా సన్నీ డియోల్, దశరథుడిగా అరుణ్ గోవిల్ కనిపించి అలరించనున్నారు. ఇక యష్ ఈ చిత్రంలో నటించడమే కాకుండా, సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు ఇతర భారతీయ భాషల్లో విడుదల కానుంది. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నట్టు చిత్ర బృందం తెలిపింది. రామాయణం రూపంలో భారతీయ సినీ చరిత్రలో మరో విజువల్ వండర్ రాబోతుందన్న ఊహలు జోరుగా వినిపిస్తున్నాయి.



# శార్వరి వాఘ్.. బ్లాక్ అండ్ వైట్ లో బికినీ ఫీస్ట్..!

ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన లేటెస్ట్ ఫొటోషూట్‌తో బాలీవుడ్ నటి శార్వరి వాఘ్ మరోసారి హాట్ టాపిక్‌గా మారిపోయారు. ఈ సారిగా బికినీలో బ్లాక్ అండ్ వైట్ థీమ్‌లో స్టన్నింగ్ లుక్‌తో కనిపించిన ఆమె.. డోర్‌ఫ్రేమ్‌ను ఫిక్స్ చేసిన స్టైల్‌లో, చక్కటి పోజులతో గ్లామర్ పంజా విసిరారు. ఆమె బాడీ లాంగ్వేజ్, స్టేర్, ఫ్యాషన్ సెన్స్ అన్నీ కలసి ఈ ఫోటోలను ట్రెండింగ్‌లోకి తెచ్చేశాయి. ఈ ఫొటోలు పోస్ట్ చేసిన రెండు గంటల్లోనే లక్షకి చేరువయ్యే లైక్స్ రావడం విశేషం. ఇటీవల 'ముంజ్య' సినిమా విజయంతో శార్వరి వాఘ్ బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. మేకర్స్ ఆమెపై పెట్టిన నమ్మకాన్ని మరింత బలపరిచేలా, తన నటనతో అదరగొట్టింది. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనలో కూడా శార్వరి మెరిసే టాలెంట్‌ను నిరూపించుకుంటోంది. ఈ ఫోటోషూట్‌లోనూ ఆమె గ్లామర్‌తో పాటు ఎక్స్‌ప్రెషన్ గేమ్ కూడా ట్రెండింగ్ పాయింట్ అయింది. అసలు శార్వరి కెరీర్ చూసుకుంటే.. మొదట అసిస్టెంట్ డైరెక్టర్‌గా బిజీగా ఉన్న ఆమె.. ఆ తర్వాత నటన వైపు అడుగులు వేసింది. 'బంటి ఔర్ బబ్లీ 2' సినిమా ద్వారా నటిగా గుర్తింపు తెచ్చుకుంది. కానీ ఆ సినిమా పెద్దగా ఆడకపోయినా, ఆమె టాలెంట్ ఇండస్ట్రీలో గమనించబడింది. ఇక 'ముంజ్య'తో ఓ మినీ బ్లాక్ బస్టర్ అందుకోవడం, తనదైన మార్క్‌ను చూపించడం ఆమెకు టర్నింగ్ పాయింట్ గా మారింది. తాజాగా శార్వరి యష్‌రాజ్ ఫిలింస్ నిర్మిస్తున్న "ఆల్ఫా" అనే యాక్షన్ మూవీలో నటిస్తోంది. ఇందులో ఆమె యాక్షన్ రోల్ లో కనిపించనుంది. ఇప్పటివరకు గ్లామర్ రోల్స్ మాత్రమే చేసిన శార్వరి, ఈసారి మాస్ మసాలా పాత్రలో ఆకట్టుకోనున్నారు. ఇక తన మొదటి సినిమా సంజయ్ లీలా భన్సాలీతోనే స్టార్ట్ అయినా అది మధ్యలోనే ఆగిపోవడం తన కెరీర్‌కు ఒక చిన్న బ్రేక్ లాంటిదే అయినప్పటికీ, ఆమె కష్టపడి తిరిగి నిలబడ్డారు. ఇక ఈ ఫోటోస్ ద్వారా తనలోని స్టైలిష్ సైడ్‌ను రివీల్ చేసిన శార్వరి.. ఫ్యాషన్ ఫీల్డ్‌లో కూడా ట్రెండ్ సెట్టర్‌గా మారుతున్నారని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.

# నటనను వదిలేశానంటూ రూమర్లు

## అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్


లుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్ధపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్టలను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.




# 'కన్నప్ప' బ్యూటీ.. అలాంటి రోల్స్ కోసం వెయిట్ చేస్తుందట!

టాలీవుడ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. కన్నప్ప జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఆ సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మించగా.. కోలీవుడ్ అమ్మాయి ప్రీతి ముకుందన్ ఫిమేల్ లీడ్ రోల్ లో యాక్ట్ చేసింది.

అయితే కన్నప్ప మూవీలో హీరోయిన్ గా ముందు బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ చెల్లెలు నుపుర్ సనన్ ను తీసుకున్నారు. కానీ నుపుర్ సనన్ కన్నప్ప నుంచి ఆ తర్వాత తప్పుకున్నారు. ఆ సమయంలో ప్రీతి ముకుందన్ కు ఛాన్స్ వచ్చింది. పాన్ ఇండియా రేంజ్ లో భారీ స్థాయిలో రిలీజ్ అయిన సినిమాలో యాక్ట్ చేసింది. అయితే సినిమాలో తన గ్లామర్ తో ఆకట్టుకుంది అమ్మడు. తాను పోషించిన రోల్ లో ధైర్యంగా కనిపించిన ప్రీతి.. పాత్రకు న్యాయం చేసిందనే చెప్పాలి. అలా హైలెట్ గా నిలిచి.. యూత్ ను తన అందచందాలతో బాగా అట్రాక్ట్ చేసింది అమ్మడు. అదే సమయంలో పలువురు టాలీవుడ్ మేకర్స్ దృష్టిలో కూడా ఆమె పడినట్లు తెలుస్తోంది. ఇప్పుడు కొందరు మేకర్స్.. ఆమెను తమ సినిమాల్లోకి తీసుకోవాలని చూస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే తన అప్ కమింగ్ సినిమాల్లో గ్లామరస్ రోల్స్ చేయాలని ప్రీతి ముకందన్ భావిస్తున్నట్లు సమాచారం. అందుకు అనుగుణంగా స్క్రిప్ట్ లను సెలెక్ట్ చేసుకుంటుందని టాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.





Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# మంచి నీటి సమస్యలు తీర్చిన డాక్టరేట్ కాకర్ల భీమయ్య



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 2 :** నారాయణపేట పట్టణంలోని మూడవ వార్డు శాంతినగర్ లోని బిలాల్ మజీద్ దగ్గర గత నాలుగు రోజుల నుండి నీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అవార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్యలకు వార్డు ప్రజలు మొరపెట్టుకున్నారు. గత నాలుగు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో కాలనీవాసులు చాలా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో వెంటనే స్పందించి వార్డులోని బోరులు మరమ్మతులు చేసేందుకు దాదాపు 3 వేల రూపాయల సొంత ఖర్చులతో మరమ్మత్తు చేయించి కాలనీవాసుల నీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ కాకర్ల భీమయ్య మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం గత కొన్ని సంవత్సరాల నుండి తన సొంత ఖర్చులతో వాటిలోని బోర్లను,రోడ్డుకు మరమ్మతులు, తదితర సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న కాకర్ల భీమయ్యకు తమిళనాడులోని యూనివర్సిటీ వారు తమ సేవలను గుర్తించి గత రెండు నెలల క్రితం డాక్టరేట్ అవార్డు అందించడంతో సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాల్సి ఉందన్నారు. చేసిన సేవలను గుర్తించి తనను గౌరవించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దీంతో వార్డులోని ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవార్డు ప్రజలు యాసీన్, జాకీర్, నజీర్, చిన్న నజీర్, సత్యప్ప, కే లక్ష్మణ్, శ్రీకాంత్, శ్రీనివాస్, హుస్సేన్, సమీర్, చెన్నమ్మ, సత్యమ్మ, వసంతం మాలతో పాటు తదితరులు పాల్గొన్నారు. కాగా వార్డు సమస్యలను వారి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి మనమత్తులు చేయించినందుకు అవార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బందు విజయవంతం

- **ఫీజు రియంబర్మెంట్, స్కాలర్షిప్ విడుదలకై పిడి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బందు విజయవంతం**
- **స్వచ్ఛందంగా కళాశాలలో బంద్ నిర్వహించిన యాజమాన్యం**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** పిడి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర పిలుపులో భాగంగా ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వండి విద్యార్థుల విద్య భవిష్యత్తు నిలబెట్టండి పి డి యు ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హలీం పాష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్మేంట్ స్కాలర్షిప్ 7200 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు పై చదువులు చదవాలంటే కార్పొరేట్ కళాశాలలోని ఫీజులు కట్టాలని యాజమాన్యం ఒత్తిడి గురి చేయడం వల్ల విద్యార్థులు చదువులని మానేసే పరిస్థితి నెలకొంటుంది. విద్యార్థులకు రావలసిన బకాయిలు తక్షణమే విడుదల చేసి వారికి న్యాయం చేయాలని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తూ ఈరోజు నుండి మూడు రోజులపాటు డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ కళాశాలల బంద్ పిలుపునివ్వడం జరిగింది ఈ బందులోని విద్యాసంస్థల యాజమాన్యాలు బంద్ నిర్వహించి స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై స్పందించి తక్షణమే విద్యార్థులకు రావలసిన 7200 కోట్ల బకాయిలను విడుదల చేయాలని లేనియెడల సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యు ) ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాము

**డిమాండ్స్:**

పెండింగ్ ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్మేంట్ వెంటనే విడుదల చేయాలి డొనేషన్ల తీసుకుంటున్న కార్పొరేట్ ఇంజనీరింగ్ కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఫీజు రియంబర్మెంట్ పథకాన్ని ఎత్తివేసే ప్రభుత్వ కుట్రను వ్యతిరేకించండి యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి గారు విద్యాసంస్థల బంద్ కు సంపూర్ణంగా మద్దతు పలికారు కార్యక్రమంలో అనిల్, స్వామి నర్సింలు, విజయ్, నరేష్, చాంద్ బి, వెన్నెల, శైలజ, స్వప్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు

# హెూంగార్డులకు రెయిన్ కోట్ల పంపిణీ



**నేటి సాక్షి,రామగుండం కమిషనరేట్ :** వర్షాకాలం ప్రారంభం కావడంతో విధి నిర్వహణలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు హెూంగార్డులకు రెయిన్ కోట్లను హెూంగార్డ్ లకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో హెూంగార్డు అధికారులు ప్రజల రక్షణ కోసం సమర్థవంతంగా విధులు నిర్వహణ కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. వర్షకాలం సమయంలో ట్రాఫిక్ నియంత్రణ,రాత్రిపూట విధుల్లో మరియు బందోబస్తు వంటి విధులను హెూంగార్డులు కొనసాగించడానికి రెయిన్ కోట్స్ సహాయపడుతాయి అని రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ హెూం గార్డ్స్ కు రెయిన్ కోట్స్ అందరికి రెండు రోజులలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు,ఏ ఆర్ ఏసిపి ప్రతాప్,ఆర్ఐ హెూం గార్డ్స్ వామన మూర్తి,హెూం గార్డ్స్ పాల్గొన్నారు.

# చిలుకూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

- **ప్రజా పిర్యాదులపై వేగంగా స్పందించాలి**
- **ఎవరైనా అలవాటుగా నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు.**
- **కె. నరసింహ ఐపిఎస్**



**నేటి సాక్షి, సూర్యాపేట జిల్లా :** పోలీస్ స్టేషన్లో తనిఖీలలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఐపీఎస్ గారు చిలుకూరు మండల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ డైరీ, రిషప్షెన్ రిజిష్టర్ ని తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి, సంఘటనలపై, ప్రజా పిర్యాదు వేగంగా స్పందించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని కోరారు. రహదారి వెంట భద్రతను బలోపేతం చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ప్రజలు అత్యాశకు పోవద్దు సైబర్ మోసాల బారిన పడుద్దు, ఎది ఊరికే రాదు అని గ్రహించాలి, అపరిచితులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగిన, బహుమతులు, తక్కువ వడ్డీ రుణాలు, ప్రభుత్వ పథకాలు అంటూ ఆశ చూపితే సైబర్ మోసగాడు అని గుర్తించాలని ఎస్పి గారు విజ్ఞప్తి చేశారు. ప్రయాణ సమయంలో జాగ్రతగా ఉండాలి మద్యం మత్తులో వాహనాలు నదపవద్దు, నిర్లక్ష్యంగా ఉండవద్దు, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు, వ్యవసాయ పనుల వాహనాలను నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి అని కోరారు. ప్రజలు అత్యాశకు పోవద్దు సైబర్ మోసాల బారిన పడుద్దు, ఎది ఊరికే రాదు అని గ్రహించాలి, అపరిచితులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగిన, బహుమతులు, తక్కువ వడ్డీ రుణాలు, ప్రభుత్వ పథకాలు అంటూ ఆశ చూపితే సైబర్ మోసగాడు అని గుర్తించాలని ఎస్పి గారు విజ్ఞప్తి చేశారు. ప్రయాణ సమయంలో జాగ్రతగా ఉండాలి మద్యం మత్తులో వాహనాలు నదపవద్దు, నిర్లక్ష్యంగా ఉండవద్దు, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు, వ్యవసాయ పనుల వాహనాలను నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి అని కోరారు. ఎస్పి గారి వెంట SI రాంబాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్స్ పెన్నులు పంపిణీ



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని చీలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ సభ్యుడు, డిస్ట్రిక్ట్ కమిటీ చైర్ పర్సన్ చీపురిచెట్టి మోహన్ రెడ్డి జన్మ దినాన్ని పురస్కరించుకుని ఆయన సౌజన్యంతో పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు నోట్స్ బుక్కులు, పెన్నులు పంపిణీ భేయడం జరిగింది. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అందించే సేవల గురించి, విద్యార్థుల ఉన్నతి గురించి పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రదానోపాధ్యాయులు మెట్ల తిరుమలేష్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, సెక్రటరీ బాబాయి మాత, వెగ్గలం జానకి రాములు, సుదర్శన్ రెడ్డి, జడ్పీ రవీంద్ర ప్రసాద్ ఉపాధ్యాయులు రామంచ రవీందర్, వీర బత్తిని కవిత ,వడ్డేపల్లి చంద్రమౌళి, పైడి కవిత అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షానికి చెరువుల మారిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 2 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చెరువుల మారింది. గతంలో పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం రూ ఆరు లక్షలు మంజూరు చేయడం జరిగింది. కాంపౌండ్ వాల్ తూతూ మంత్రంగా చేపట్టడం జరిగిందని పసుపుల గ్రామస్తులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి పాఠశాలకు పకడ్బందీగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దేవాలయం నిర్మాణానికి విరాళం



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 2:** మరికల్ గ్రామంలో కట్ట మైసమ్మ అమ్మవారి నూతన పున ప్రతిష్ట దేవాలయ నిర్మాణం కోసం స్వచ్ఛందంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గూప నర్సిములు రూ, 1116/- రూపాయలు గౌడపోలా మల్లేష్, 1116/- రూపాయలు ఇవ్వడం జరిగింది.

# రూ.2వేలు పలికిన క్వింటాల్ ఉల్లి

**నేటి సాక్షి, దేవరకద్ర జులై 2 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం మార్కెట్ యార్డుకు రైతులు 42 క్వింటాళ్ల ఉల్లిని విక్రయానికి తీసుకువచ్చారు. దీంతో క్వింటాల్ ఉల్లికి అత్యధికంగా రూ. 2 వేలు ధర పలికింది. అతి తక్కువగా రూ.1100 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

# సమీక్ష సమావేశం

**పాల్గొన్న ఎమ్మెల్యే**



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 2 :** చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో మహేశ్వరం నియోజకవర్గంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న పార్లమెంట్ ఇన్చార్జి, నారాయణపేట ఎమ్మెల్యే డా,, చిట్టెం పర్ణిక రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మేయర్, పార్లమెంట్ ఇంచార్జి బొంతు రామ్మోహన్ గారు, మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మారెడ్డి గారు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఫుడ్ ఫెస్టివల్ లో సతీసమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 2 :** రాష్ట్రంలోని మహిళలకు పెద్దపీట వేస్తూ వారిని లక్ష్యాధికారులు, కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన న్యాయమని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి(జిఎం ఆర్) అన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ లో సతీసమేతంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు సౌకర్యం, రూ. 500 లకే సిలిండర్ ఇస్తున్నామన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలు సాధికారత సాధించే లక్ష్యంగా, ప్రజా ప్రభుత్వం అనేక ప్రణాళికలు తీసుకొని ముందుకు వెళ్తుందన్నారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం అయ్యేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 65 లక్షల మంది ఉన్న డ్వాక్రా మహిళా సభ్యులను కోటి వరకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది అన్నారు. మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించాలని మా ప్రభుత్వము ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు. మహిళా సమాఖ్యల వ్యాపార వృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం శిల్పారామంలో ఇందిరా మహిళ శక్తి బజార్ ను ప్రారంభించిందన్నారు. మహిళా సాధికారతలో భాగంగా మన ప్రభుత్వం స్కూల్ యూనిఫామ్ లను కుట్టే బాధ్యత, ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యతలను అప్పగించిందన్నారు. ఇందిరా శక్తి పథకం'లో పెరటికోళ్ల పెంపకం, ఇందిరా డెయిరీ, మిల్క్‌పార్లర్లు, ఈవెంట్ మేనేజ్మెంట్, మహిళ క్యాంటీన్, పెట్రోల్ బ్యాంకులు, తదితర వినూత్న పథకాలతో మహిళలను వ్యాపార రంగంలో ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో బాగా రాణించాలని ఆయన సూచించారు. అనంతరం మహిళా సంఘాలకు కోటి రూపాయల ఋణం కు సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే మహిళా సంఘాలకు అందజేశారు. అలాగే ఫుడ్ ఫెస్టివల్లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కూడా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, సమయత అధికారులు ఆయా గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 2 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ మండలం అన్నాసాగర్ లో బుధవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన కరెంటు సంగీత, గొల్ల గీత, ఈట జయమ్మ, ఏశము అనిత, మ్యాతరి నాగమ్మల ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక చేయూత



**నేటి సాక్షి,రామగుండం కమిషనరేట్ :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి రామగుండం సబ్ యూనిట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో చనిపోయిన హెూం గార్డ్- 275 మాతంగి.రమేష్,భార్య భార్గవి కి తెలంగాణ రాష్ట్ర హెూం గార్డ్స్ సంక్షేమ నిధి నుండి మంజూరైన 15 వేల రూపాయల చెక్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వారి కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్స్ ఆర్ ఐ వామన మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక టిప్పర్ పట్టివేత




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ టిప్పర్ ను మంగళవారం గట్టు పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. గట్టు ఎస్ఐ కేటి మల్లేష్ తెలిపిన ప్రకారం ఎల్లందొడ్డికి చెందిన ఆంజనేయులు అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి తీసుకవచ్చిన ఇసుకను ఎల్లందొడ్డి శివారులో నిల్వ చేసుకునేవాడు, డంప్ చేసిన ఇసుకను అధిక ధరకు విక్రయించేవాడు. ఈ క్రమంలో మంగళవారం ఇసుక డంప్ ను, ఇసుక టిప్పర్ ను పోలీసులు స్వాధీనం చేసుకుని ఆంజనేయులు, టిప్పర్ యజమాని ముద్దు రంగనాయక, డ్రైవర్ నందప్పజయరామ్ లపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇసుక డంప్ ను సీజ్ చేసి ఆర్ఐ సమక్షంలో పంచనామ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయానికి అప్పగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# పాఠశాలలో మెహందీ ఉత్సవాలు



**నేటి సాక్షి (కరీంనగర్) :** మల్లారెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలనందు ఆషాడ మాసం పురస్కరించుకొని గోరింటాకు ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలో గోరింటాకు చేతులకు పెట్టుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగంపేట చంద్రశేఖర రావు గారు మాట్లాడుతూ గోరింటాకు పెట్టుకోవడం వలన ఎన్నో లాభాలు ఉన్నాయని శరీరంలో వేడి తగ్గుతుందని, చేతి గోర్లను బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుండి కాపాడుతుందని, ఆంటీ సెప్టిక్ లాగా పని చేస్తుందని, అనేక ఔషధ గుణాలను కలిగి ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నాంచారి విమల, వతిజా పుష్పలత, కొత్తపేట పద్మావతి, సంపత్, కరుణాకర్ రెడ్డి, అనిల్ కుమార్ అంగన్వాడి టీచర్ శ్రీవాణి మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకముగా వ్యవహరించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల అధికారులు, సిబ్బంది మార్యాద పూర్వాకంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎల్కతుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు అనంతరం సిబ్బందిని శాఖ పరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు, మర్యాద పూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ ఉన్నారు.

# ఆర్ఐ స్టోర్, ఎం టి సెక్షన్ ఆఫీస్ లను తనిఖీ

## పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 2 :** నారాయణపేట పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని ఆర్ఐ. (రిజర్వ్ ఇన్స్పెక్టర్) స్టోర్ ను మరియు ఎం. టి సెక్షన్ ఆఫీస్, స్టోర్ రూమ్ లను లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పలు సూచనలు చేశారు. స్టోర్ లోని వస్తువులను అన్ని క్రమ పద్ధతిలో ఉంచాలని, ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు. పోలీసుల సంక్షేమం కొరకు వచ్చే వస్తువులను అందరికీ లిస్ట్ ప్రకారం ఇవ్వాలని వాటి రికార్డ్స్ మెయింటైన్ చేయాలని ఎస్పీ తెలిపారు. అలాగే భవిష్యత్తులో స్టోర్ నిర్వహణ మరింత పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉపయోగంలో లేని వస్తులని, ఫర్నిచర్ ని వేలం వేయాలని సూచించారు. అనంతరం పోలీసు మోటర్ ట్రాన్స్పోర్ట్ సెక్షన్ ను తనిఖీ చేసి, పోలీసు వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులను ప్రతిదీ ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. స్టోర్ నిర్వహణ పద్ధతులు సుద్ధిగా ఉండాలని తెలిపారు. వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని సూచించారు ప్రతి వాహనానికి సంబంధించిన స్పేర్ వస్తువులను జాగ్రత్తగా ఉంచి అవసరమైన వాహనాలకు పార్ట్స్ మార్చాలని తెలిపారు. మెకానిక్ మరియు డ్రైవర్స్, స్టాప్ అందరు బాధ్యతాయ-ుతంగా పనిచేయాలని ప్రతి వస్తువుకు సంబంధించిన విషయాలను, సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలని ఎస్పీ తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్లోని నిరుపయోగంగా ఉన్నా వాహనాలను, పాత వాహనాలను త్వరలో వేలం వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, శివశంకర్, స్టోర్ ఇంచార్జ్ శంకర్ జి, రైటర్ నరేష్ లో ఉన్నారు

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం

## ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** పోలీసులు తమ విధుల్లో అత్యుత్తమంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం సొంతం చేసుకోవడం ఎంతో కీలకమని ఈస్ట్ జోన్ డీసీపీ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగే భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను బుధవారం ఈస్ట్ జోన్ డీసీపీ ప్రారంభించారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఖమ్మం పోలీస్ కమీషనరేట్, మహబూబాబాద్ మరియు భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది డ్యూటీ మీట్ లో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్ లిఫ్టింగ్, ప్యాకింగ్, హ్యాండ్లింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ వంటి విభాగాల్లో సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. ప్రతి విభాగంలో ప్రతిభ కనబర్చిన వారిని, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కోసం ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలు కూడా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యం లో నే నిర్వహించ బడతాయి. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్‌లు అధికారులకు తమ నైపుణ్యాలను మెరుగు పర్చే అవకాశం కల్పిస్తాయి. నేరాలను త్వరిత గతిన ఛేదించేందుకు, సాక్ష్యాలను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు, ప్రజలకు న్యాయం అందించేందుకు ఈ వృత్తి శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బోనాల కిషన్, తో పాటు జోనల్‌కు చెందిన ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
3 జూలై 2025


# నకిలీ విత్తనాలు విక్రయించిన వ్యక్తిపై పీడీ యాక్ట్




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన శాయిపేట్ కు చెందిన నూక రాజేష్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు.పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ మట్టెవాడ పోలీసులకు గత నెల ఏప్రిల్ 7 వ తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 49 లక్షల 52 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు మరో మారు నెల 26 వ తారీఖున నకిలీ పురుగు మందులు విక్రయిస్తుడడంతో మట్టెవాడ పోలీసులు మరో మారు అరెస్ట్ చేసి అతని నుండి 11 వేల రూపాయల విలువ నకిలీ పురుగు మందులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో వరుస చైను స్నాచింగ్ లకు పాల్పడుతున్న క్రమంలో మట్టెవాడ, సుబేదారి హన్మకొండ, కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఏడు కేసులు నమోదు అయి అరెస్టు అయినాడు సులభంగా డబ్బులు సంపాదించవచ్చు అని నకిలీ విత్తనాలు విక్రయానికి పాలుపడుతునట్లు సీపీ వెల్లడించారు. రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పరుగు మందులను విక్రయిస్తే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతుందని ఇదే క్రమంలో బుధవారం రెండవ పిడి యాక్ట్ నమోదు చేశారని అలాగే ఎవరైనా విక్రయిస్తే 7799848333 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 2 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలంలోని జక్లేర్ గ్రామంలో రైతు వేదిక ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జక్లేర్ గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించిన శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు ఏ. రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. మక్తల్ నియోజకవర్గం మక్తల్ మండలం జక్లేర్ గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారి సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో మక్తల్ మండలం జక్లేర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది, గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం లో గ్రామ పరిసర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా100మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా54 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహాబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, జక్లేర్ గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాలైన పులిమామిడి, గుడిగండ్ల, & రామసముద్రం ఇతర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న రీతిలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో గౌరవ శ్రీ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి సూచన మేరకు వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే మక్తల్, కృష్ణ & మాగనూర్ మండలాల్లోని వివిధ గ్రామాల వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేలాది సంఖ్యలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి దాదాపు కొన్ని వందల మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు కళ్ల అద్దాలు & మందులు అందజేయడం జరిగిందని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు తెలిపారు. కంటి చూపు సమస్యలతో చాలా ఇబ్బందులకు గురయ్యే వారమని, కనీసం తమ అవసరాలు సైతం చేసుకోలేక ఇతరులపై ఆధారపడే స్థితిలో ఉన్న తమకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి తమకు కంటి చూపు పూర్వపు స్థితిలో తీసుకువచ్చి తమ కంటి సమస్యలను దూరం చేసిన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి మరియు శ్రీహరన్న సేవాసమితి సభ్యులకు ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి నియోజక వర్గంలో ఎక్కడ కూడా కంటి సమస్యలు ఉన్నవారు లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటిచూపు అందించాలన్నదే తమ ధ్యేయమని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు చెబుతున్నారు. కార్యక్రమంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్, మహమ్మద్ హుస్సాముద్దీన్ , మహమ్మద్ అఫ్రోజ్ , నరసింహ, వీరితోపాటు మక్తల్ మండలం మండలం & జక్లేర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్యాగరి నరసింహులు మాజీ సర్పంచ్, బాల్ రెడ్డి, ఎన్ బాలు, రామ్మూర్తి, అమ్రేష్, రామలింగం, ఎన్ కృష్ణ, దాసరి బాబు, లయన్స్ హాస్పిటల్ వైద్య నిపుణులు జ్యోతి, సత్యం గౌడ్, రాజేశ్వరి, శ్రీలత , రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సుడిగాలి పర్యటన

- **ప్రతిరోజు 2 నుంచి 6 గ్రామాలలో కార్యక్రమాలు**
- **ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు**

**నేటి సాక్షి, దేవరకద్ర జులై 2 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) నియోజకవర్గంలోని ఆయా మండలాలలో ప్రతిరోజు సుడిగాలి పర్యటన జరుపుతున్నారు. ప్రతిరోజు 2 నుండి దాదాపు 6 గ్రామాలలో జరుగు వివిధ అభివృద్ధి కార్యక్రమాల తో పాటు వివిధ కార్యక్రమాలలో మధుసూదన్ రెడ్డి పాల్గొంటున్నారు. ఆయా గ్రామాలకు వచ్చే ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. పూలమాలవేసి శాలువాలు కప్పి సత్కరిస్తున్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి జరగాలన్న ఉద్దేశంతోనే ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రధానంగా అభివృద్ధిపై దృష్టి పెట్టారని పార్టీ కార్యకర్తలు అంటున్నారు. అందులో భాగంగానే అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి గ్రామాలలో సుడిగాలి పర్యటన జరిపి వివిధ కార్యక్రమాలలో పాల్గొంటున్నట్లు కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఆయా దేవాలయాలలో జరుగు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే తమ సతీమణితో పాటు హాజరవుతున్నారు. దేవాలయాల్లో జరుగు పలు పూజా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ప్రతిరోజు ఎమ్మెల్యే వివిధ గ్రామాలలో పర్యటిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం



7 గంటల నుంచి ప్రారంభమయ్యే ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పర్యటన రాత్రి 10 వరకు కొనసాగుతుంది.


## బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ



**నేటి సాక్షి అనంతగిరి :** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని పాలవరం ఆవాస గ్రామమైన రంగయ్య గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆశాజ్యోతి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో త్రిపురవరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొంగరి లక్ష్మీ నరసయ్య విద్యార్థులకు బ్యాగులను పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాజ్యోతి స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పేద విద్యార్థులకు విద్యకు ఉపయోగపడే బ్యాగులు,పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.విద్యార్థులు దాతల సహకారంతో విద్యలో నైపుణ్యతను కనబరిచిన మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామినేని సతీష్,ఉపాధ్యాయులు గోపతి ఉపేందర్,సీఆర్పి వెంకటరమణ,విద్యార్థులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డుకు శంకుస్థాపన

**దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్..**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 2 :** మహబూబ్ నగర్ జిల్లా జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో మద్దిగట్ల స్టేజి నుండి మద్దిగట్ల గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలం పోతారం (రెడ్డికుంటపల్లి) గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు మానాల రవి తల్లి మానాల రాజవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, మార్కెట్ చైర్మన్ పులిక్రిష్ణ, మండల అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, పోచయ్య, నర్సయ్య,జనగాం శంకర్, కొమురయ్య, మల్లికార్జున్, శ్రీకాంత్,షాదీక్, మధు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ క్రైమ్ అవగాహన



**నేటి సాక్షి, బెజ్జంకి :** బెజ్జంకి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హైస్కూల్‌లో బుధవారం ఏఎస్ఐ శంకర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, మైనర్ డ్రైవింగ్, గంజాయి వాడకం, క్రమశిక్షణ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు నైతిక విలువలు, మంచి నడవడిక అలవర్చుకోవాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాలు, సోషల్ మీడియాలో దుర్వినియోగం వంటివి యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. తల్లిదండ్రుల ఫోన్లకు వచ్చే ఫేక్ వాట్సాప్ కాల్స్, డబ్బులు ఎర చూపే మెసేజ్‌లు వంటి వాటిని తాకవద్దని, వాటిని తల్లిదండ్రులకు తెలపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుతమైన వసతులు, ప్రావీణ్యత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




# ఘనంగా వారాహి మాతకు లక్ష పుష్పార్చన

- వారాహి మాతకు లక్ష పుష్పార్చన
- వైభవంగా త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య )** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిరహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాతకు లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు జరుపుకుంటారు. వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు. గణేశ నవదుర్గ మండలి ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటి మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. దసరా నవరాత్రులకు, వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని, ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం, దీపం, నైవేద్యం అభిషేకం హెూమం ఉంటాయని, సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయించండి

- మానకొండూర్ ఎమ్మెల్యేకు గన్నేరువరం మండల ప్రజల వినతి
- మంత్రులతో మాట్లాడి నిధుల మంజూరుకు చర్యలు



**నేటిసాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు చేపట్టిన రూ.74 కోట్ల విలువైన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు నిధుల కొరత కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన నేపథ్యంలో, ఆ మార్గాన్ని ఉపయోగించే స్థానిక ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై బుధవారం ఎల్ఎండీ కాలనీలోని మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను కలిసి గన్నేరువరం మండల ప్రజలు తమ సమస్య వివరించారు. పనులు మధ్యలోనే ఆగిపోవడం వల్ల ప్రయాణం కష్టతరంగా మారిందని, తక్షణమే అవసరమైన నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయించాల్సిందిగా ఎమ్మెల్యే ను కోరారు. ఈ విజ్ఞప్తికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సమస్య తీవ్రతను గుర్తించిన డాక్టర్ కవ్వంపల్లి అక్కడికక్కడే సంబంధిత మంత్రులతో ఫోన్‌లో మాట్లాడి ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రులు కూడా నిధుల మంజూరుకు హామీ ఇవ్వడంతో, త్వరలోనే పనులు పూర్తి అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దీని వల్ల గన్నేరువరం మండల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, జువ్వాడి మన్మోహన్ రావు, చింతల శ్రీధర్ రెడ్డి, మాతంగి అనిల్, కట్కం తిరుపతి, నర్సింహారెడ్డి, మైసంపల్లి తిరుపతి, దుడ్డు మల్లేశం, న్యాత జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే



**నేటిసాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో 60.లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా నిర్మిస్తున్న శ్రీరంగనాయకుల స్వామి ఆలయ నిర్మాణ పనుల పురోగతిని బుధవారం మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. ఆలయ కట్టడాలను పరిశీలన సందర్భంగా కొన్ని సూచనలు చేయడంతో పాటు మార్పులూ సూచించారు. అదే ఆలయ సమక్షంలో నూతన గ్రామ పంచాయితీ గా ఏర్పాటైనా గుండ్లపల్లి X రోడ్ గ్రామ పంచాయతీ నిర్మాణానికి దాదాపు 30. లక్షల రూపాయల విలువ చేసే రెండు గుంటల భూమిని విరాళంగా ఇచ్చిన వంగల నర్సింహారెడ్డి భూదాన పత్రాలు, రిజిస్ట్రేషన్ దస్తావేజులను పంచాయతీ రాజ్ ఏఈ. సురేందర్ రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాకేష్ సమక్షంలో ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా వంగల నర్సింహారెడ్డి ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా శాలువా తో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయాలకు, విద్యా లయాలకు మరియు గ్రామ అవసరాలకు భూములు దానమివ్వడం గొప్ప విషయమన్నారు. విలువైన భూములు గ్రామ పంచాయతీ నిర్మాణానికి ఉచితంగా ఇవ్వడం ద్వారా వంగల నర్సింహారెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు. ఎమ్మెల్యేను కలిసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గుండ్లపల్లి గ్రామానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విచ్చేశారనే విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు శ్రీరంగనాయకుల స్వామి ఆలయం వద్దకు చేరుకుని కలిశారు. ఏళ్లనాటి సొంతింటి కలను సాకారం చేశారంటూ ఎమ్మెల్యేకు వారు కృజ్ఞతలు తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని, ఇప్పటికే తొలి విడతగా తమకు లక్ష రూపాయలు జమ అయినట్టు వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, చింతల శ్రీధర్ రెడ్డి, మాతంగి అనిల్ బేతల్లి రాజేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జెండా వేడుకలను పండుగలా నిర్వహిద్దాం

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు



**నేటి సాక్షి, బెజ్జంకి:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, ఎస్సీ వర్గీకరణ సాధకులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ 31వ అవిర్భావ దినోత్సవంలో భాగంగా బెజ్జంకి మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడలి ఆవరణలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండా గద్దె నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వం లో జరిగిన వర్గీకరణ ఉద్యమానికి గుర్తుగా జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలి. ప్రతి గ్రామంలో పార్టీలు, సంఘాలు, మహిళా సంఘాల అధ్యక్షులను ఆహ్వానించి, జెండా ఆవిష్కరణను ఘనంగా జరపాలి. ఇది జాతి ఉద్యమానికి మరింత బలం చేకూర్చే కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం అనుబంధ సంఘాల ఇంచార్జి చింత కింది పర్శరాములు, కో ఇంచార్జి మంకాల బాలయ్య, గౌరవ సలహాదారులు తాడిచెట్టు భూమయ్య, ప్రధాన కార్యదర్శి మోదుం పెల్లి రాజు, పట్టణ అధ్యక్షులు బోనగిరి చంద్రయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దీటి బాలనర్సు, సీనియర్ నాయకులు కొంపెల్లి రాజు, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు. ఒకసారి వాడి పారేసే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వినియోగించొద్దని ప్రజలకు సూచించారు. వానాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను జేసీబీతో తొలగించారు. కాలనీల్లో రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించి శుభ్రం చేపించారు. రోడ్లపై అక్కడక్కడ నిలువ ఉన్న నీరుని తొలగించి,భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చడం జరిగింది. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని వాడొద్దని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ , సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, జవాన్లు మరియు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 2 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మండలం మదిగట్లలో బుధవారం పెద్దమ్మ తల్లి ఉత్సవాలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సతి సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులపై పురోహితులు అక్షింతలు చల్లి ఆశీర్వచనం పలికారు. దేవాలయానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ మర్యాదల ప్రకారం ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తర నక్షత్ర వేడుకలు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** గిరి ప్రదక్షిణ అనగా కొండ చుట్టూ తిరగడం మన పరిసరాల్లో ఎక్కడ లేని విధంగా నైరుతి దిశలో గుట్ట పైన అయ్యప్ప దేవాలయం ఉండడం గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేసే దారి ఉండడం మన ప్రాంత ప్రజల పూర్వజన్మ సుకృతం అని శివ తనయుడైన అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన ఉత్తర నక్షత్రం రోజున గిరి ప్రదక్షిణ చేయడం వల్ల సర్వ బాధలు తొలగి, సుఖసంతోషాలు చేకూరుతాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ పాలెపు రాము శర్మతెలిపారు. బుధవారం ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామి మూలమూర్తికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం కోరుట్ల, నాగులపేట, సంగెం, కథలాపూర్, మాదాపూర్ నుండి విచ్చేసిన 51 మంది భక్తులు అయ్యప్ప గిరి ప్రదక్షిణ చేశారని ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి మరియు కార్యవర్గం తెలిపారు.

# బైకు అదుపుతప్పి ఇద్దరు మృతి



**నేటి సాక్షి, కొడిమ్యాల 02-జులై:** జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండలం లో ని నల్లగొండ గ్రామ శివారులో బుధవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో TS 21 K 6135 నంబరు గల ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు అతివేగంగా వెళ్తూ నలగొండ గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద బైకు అదుపుతప్పి చెట్టును డి కొట్టగా ఇద్దరి వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందినారు. మృతుల వివరాలు తెలుసుకున్నాక జడ గణేష్. తండ్రి సోమయ్య, 22సం: దయ్యాల రాజు. తండ్రి మల్లేశం. 25సం: ఇద్దరుమల్యాల గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించి' కొడిమ్యాల సబ్ ఇన్స్పెక్టర్ సందీప్. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
3 జూలై 2025


# విలేకరులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

- ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి మీడియానే
- హసన్ పర్తి మాదిగ జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షుడు సందెల రాజు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ప్రజలకు, ప్రభుత్వాలకు, ప్రతి పక్షాలకు, మధ్య వారధిగా ఉంటూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పని చేసే మీడియా కార్యాలయాలపై విలేకరులపై అమానుషంగా దాడి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని, కొన్ని రోజుల నుండి కొన్ని న్యూస్ చానల్స్ పై జరిగే దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు హసన్ పర్తి మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు సందెల రాజు తెలిపారు. హసన్ పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సందెల రాజు మాట్లాడుతూ కష్ట నష్టాలు కోర్చి వ్యయ ప్రయాసాల కోర్చి నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా ప్రజా సంక్షేమాలను గాలికి వదిలి దుష్ట రాజకీయాలు చేసే రాజకీయ నాయకుల బండారాలను బయట పెడుతూ తమ జీవితం గురించి ఆలోచించకుండా ఎదుటివారి జీవితాలు బాగుండాలనే తపనతో 24 గంటలు పని చేసే మీడియాపై గుండాల్లాగా దాడి చేయడం చాలా హేయమైన చర్యని అన్నారు. రాజ్యాంగానికి విరుద్ధమైన పనులు చేసే వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని లేదంటే పర్యవసనాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు మీడియాపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే ప్రభుత్వం వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని తెలిపారు మీడియాపై గౌరవం ఉన్నవారు ప్రజా స్వామ్య వాదులు ప్రభుత్వ పెద్దలు తక్షణమే స్పందించి పోలీసు అధికారులు కూడా దాడి చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు ఈ సమావేశంలో ఎంజెఎఫ్ గౌరవ అధ్యక్షులు సింగారపు బాబు, రాజారపు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, సహాయ కార్యదర్శి కోడెపాక శ్రీకాంత్, ఎర్ర కుమార్, శ్రీను దేవ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన అధికారులను సత్కరించిన బీజేపీ నేత

### పదవీ విరమణ పొందిన జ్ఞానేశ్వర్, రాజేందర్ అధికారులను ఘనంగా సత్కరించిన బీజేపీ నేత శ్రీరాములు.



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ ఇటీవల పదవీ విరమణ పొందిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు జ్ఞానేశ్వర్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కమిషనర్ రిని స్థానిక బీజేపీ కార్పొరేషన్ నేతలతో కలిసి ఘనంగా సత్కరించారు.అలాగే జాతీయ తపాలా శాఖలో నుండి పదవీ విరమణ పొందిన విశ్వహిందూ పరిషత్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కళ్లెం రాజేందర్ రెడ్డి ని కూడా శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,తులసి ముకేశ్ ముదిరాజ్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు సోమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, ఇంద్రావతి, రవి నాయక్, కిషోర్, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సూల ప్రభాకర్, తిరుపతి రెడ్డి, దేవేందర్, దామోదర్ రెడ్డి, విక్కీ సాగర్, లత, కాసోజు ఆర్బితా చారి, నరసింహ, నాగేష్, రవీందర్ రెడ్డి, ప్రదీప్, సాయి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ టీ పోలీస్టేషన్ల ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ


### కౌటాల, బెజ్జూర్, సిర్పూర్ టీ పోలీస్టేషన్ల ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 2 :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్. ఈరోజు కౌటాల,బెజ్జూర్ %డ%సిర్పూర్ టీ పోలీస్టేషన్ల ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు.బ్లూ కోల్ట్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగు పరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా, సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... పోలీస్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డీఎస్పీ రామానుజన్, కౌటాల సిఐ రమేష్, కౌటాల ఎస్సై విజయ్, బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్ పాల్గొన్నారు.

# సెటిల్మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు..!!

- పోలీసుల తీరుపై మరోసారి హైకోర్టు ఫైర్
- కమిషనర్లు నెలకోసారైనా ఈ అంశంపై సమావేశం నిర్వహించాలి
- ఓ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ వినోద్‌కుమార్ మండిపాటు




**నేటి సాక్షి - తెలంగాణ బ్యూరో ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణ రాష్ట్రంలో 'పోలీస్‌స్టేషన్లు'.. 'సెటిల్‌మెంట్ల'కు 'అడ్డాలుగా ' మారాయని.. 'సివిల్ పంచాయితీ'లకు కేంద్రాలుగా వాటిని మార్చారని పోలీసుల తీరుపై హైకోర్టు మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేసింది.సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దని చెప్పినా బెదిరింపులకు దిగుతూ ఏదో ఒక క్రిమినల్ కేసు నమోదు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఓ కేసు విచారణ సందర్భంగా మండిపడింది. సివిల్ వివాదాల్లో తలదూరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, అవి ఇతరులకు తెలిసేలా నెలకోసారి సమావేశాలు నిర్వహించి చెప్పాలని ఉన్నతాధికారులు, పోలీస్ కమిషనర్లను ఆదేశించింది.

### ఇదిగో ఈ విషయం లోనే..

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా నాగోల్ బండ్లగూడలోని తన ఇంటి విషయంలో పోలీసులు జోక్యం చేసుకుంటున్నారని.. స్టేషన్‌కు పిలిపించి నకిలీ కేసులు సృష్టించారని.. రూ. 55 లక్షలు చెల్లించి ఇంటిపై ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవాలని ఒత్తిడి తెస్తున్నారని పి. సుదర్శనం అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తెల్లవారుజాము నుంచి రాత్రి 9:30 వరకు స్టేషన్‌లో ఉంచి భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. సమస్యను పరిష్కరించుకోకుంటే జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించారని పిటిషన్ పేర్కొన్నారు.సివిల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న వివాదంలో పోలీసులు జోక్యం చేసుకోవడం చట్టవిరుద్ధమని.. దీనిపై పోలీసులకు తగిన ఆదేశాలివ్వాలని కోరారు. గత విచారణ సందర్భంగా కోర్టుకు హాజరుకావాలని రాచకొండ సీపీ జి.స్యుదీర్‌బాబు, నాగోల్ సీఐని ఆదేశించడంతో మంగళవారం సీపీ ఆన్‌లైన్‌లో, సీఐ నేరుగా విచారణకు హాజరయ్యారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ తడకమల్ల వినోద్‌కుమార్ మరోసారి విచారణ చేపట్టారు.

### పోలీస్ కమీషనర్ కు కోర్టు సూచనలు..

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కి హైకోర్టు న్యాయమూర్తి పలు సూచనలు చేశారు. ఇకపై సివిల్ వివాదాల్లో పోలీసులు తలదూర్చకుండా నెలవారీగా సమావేశం నిర్వహించాలని.. ఎవరైనా అలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సందేశం ఇవ్వాలని సూచించారు. కోర్టులో వివాదం పెండింగ్‌లో ఉన్నా.. ఇంజక్షన్ ఉత్తర్వులు ఉన్నా పోలీసుల జోక్యంతో పిటిషన్లు హైకోర్టుకు వస్తున్నాయన్నారు. మూడు రోజుల క్రితం ఓ పోలీసు నడిరోడ్డుపై ఒకరిని కొట్టడం చూశానని.. కానీ ప్రొటోకాల్ కారణంగా తాను కారులోంచి కిందకు దిగలేకపోయానని ఈ సందర్భంగా న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. వ్యక్తులను కొట్టే అధికారం ఏ చట్టంలో ఉందని ప్రశ్నించారు. అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సీపీకి స్పష్టం చేశారు.సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యానికి సంబంధించి న్యాయస్థానాల ఆదేశాలను పోలీసుల స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌వోపీ)లో చేర్చడంతోపాటు ఎస్‌వోపీలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని డీజీపీకి సూచించారు. దీంతో న్యాయస్థానం సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని సుధీర్‌బాబు చెప్పారు. అనంతరం ప్రభుత్వం తరఫున జీపీ మహేశ్‌రాజే వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి జూన్ 19న తనను నిర్బంధించారని పిటిషనర్ చెబుతున్నందున.. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సీసీ టీవీ ఫుటేజీని కోర్టుకు అందజేయాలని పోలీసులను ఆదేశించారు. అప్పుడే పిటిషనర్‌ను రోజంతా స్టేషన్‌లో ఉంచారా? లేదా? అనేది తేటతెల్ల మవుతుందన్నారు. సీసీ ఫుటేజీ సమర్పణపై వివరాలు తెలుసుకొని చెప్పేందుకు ఒకరోజు సమయం కావాలన్న జీపీ విజ్ఞప్తిని న్యాయమూర్తి తోసిపుచ్చుతూ విచారణ వచ్చే వారానికి వాయిదా వేశారు.

# మలబార్ గోల్డ్ యూనిట్ ప్రారంభానికి సిద్ధం

### మలబార్ గోల్డ్ యూనిట్ ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు - కెఎల్ఆర్, దీప భాస్కర్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కెసి తండా గ్రామపంచాయతీలో మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్మించిన నూతన మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు త్వరలో విచ్చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిచన్న లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి తదితరులు సందర్శించి అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.

# నూతన నియామకాలు

### కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించిన నాయకులు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి భీంభరత్ ఆదేశాల మేరకు,మహేశ్వరం నియోజకవర్గ మహిళా కమిటీలు మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో,మహేశ్వరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమత నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలిగా భవనం పద్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ మహిళా జనరల్ సెక్రటరీగా సుగుణ,కందుకూరు మండల అధ్యక్షురాలిగా కవిత,కందుకూరు జనరల్ సెక్రటరీగా ప్రభావతి,మీర్పేట్ వైస్ ప్రెసిడెంట్‌గా రేణుక,జలపల్లి మున్సిపల్ మహిళా అధ్యక్షురాలిగా నజీమ్ సుల్తానా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు,కార్యకర్తలు పాల్గొని, కొత్త కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా సాగింది.

# ఐ.ఎన్.టి.యు.సి ప్రెసిడెంట్‌గా శివ యాదవ్ నియామకం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి సర్ చేతుల మీదుగా మహేశ్వరం మండల్ ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షుడిగా మొహబత్ నగర్ గ్రామానికి చెందిన శివ యాదవ్ కి నియామక పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తూ, కార్మికుల హక్కుల కోసం నిబద్ధతతో పనిచేయాలనే ఆకాంక్ష వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి కార్మిక విభాగం అధ్యక్షులు నడికుడ శివ, ఎస్టీసీఎల్ మాజీ అధ్యక్షులు నేనవత్ రాజు నాయక్, మద్ది కరుణాకర్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్యగౌడ్):** గన్నేరువరం మండలంలోని జంగపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బొజ్జ కనుకయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కనకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతంగా సాగిన సిప్ అబాకస్ పోటీలు

- 3100 మంది విద్యార్థుల హాజరుతో అద్భుతంగా సాగిన సిప్ అబాకస్ పోటీలు
- 21వ తెలంగాణ ప్రాంథియ సిప్ అబాకస్ ప్రాడిజీ - 2025



**నేటి సాక్షి ప్రతినిధి, శంషాబాద్(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లోని కస్మిక్ కన్వెన్షన్ - 3 లో ఆదివారం 29-06-25 ఉదయం 21వ తెలంగాణ ప్రాంథియ సిప్ అబాకస్ ప్రాడిజీ పోటీలు 2025 లో 85 కేంద్రాల నుండి 3100 మంది బాల బాలికలు పాల్గొన్నారు.దేశవ్యాప్తంగా బాల బాలికల మెదడు సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి ప్రధాన ఉద్దేశంతో సిప్ అబాకస్ నిర్వహించే ఈ పోటీ మనసు,మానసిక చాతుర్యాన్ని పెంపొందించేందుకు పెద్దసంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. సిప్ అబాకస్ పోటీలో విద్యార్థులు అబాకస్,మానసిక అబాకస్ తదితర మాడ్యూల్స్‌లో ప్రశ్నలకు తక్కువ సమయంలో సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది.ఈ సందర్భంగా జరిగిన మానవ కాలిక్యులేటర్ అనే ప్రదర్శనలో పిల్లలు 11 సెకన్లలో 100కి పైగా అంకెలను జోడించి సమాధానాలు చెప్పగలగడం విశేషం.సిప్ అబాకస్ నాగోల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ రాధిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 14 మంది పిల్లలు విద్యార్థుల పేర్లు వివరించారు,1వ బహుమతి:-శ్రీ వత్సవ్ రెడ్డి వల్లపురెడ్డి,రితిక్ బోజ్జం, కొల్లిపార పునీత్ సాయి, 2వ బహుమతి:-ప్రత్యక్ష సింగ్, గట్టు సౌందర్య, గుంజి హరిక, విహాన్ బోజ్జం, 3వ రన్నరప్:అడపా వినయ్, రిషిరాజ్ రాయ్, కాసుల విక్రాంత్,సవితల వీర వెంకట అభిలాష్ శర్మ, సత్యకి మొహంతి, నల్గొండ తరుణ్ సాయి విజేతలుగా నిలిచారు. టీమ్స్ సభ్యులు వారిని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులు జీవితంలో ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని కోరుతూ, అశీస్సులు, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని టీమ్ సభ్యులు ఆకాంక్షించారు.

# ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలి

## చంపుతామని ప్రభుత్వమే ప్రకటించడం అమానవీయం - ప్రొఫెసర్ హరగోపాల్



**నేటి సాక్షి - తెలంగాణ బ్యూరో ( రాధారపు నర్సయ్య ) :** ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలి. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వక్తలు డిమాండ్ చేశారు బదనకల్ అమరుల 20వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రూపొందించిన శాంతమ్మ సమర గాథ పాటలను అమరుడు రాజు తల్లి పెద్ది పిచ్చమ్మ ఆవిష్కరించారు. అనంతం ఆచార్య హరగోపాల్ మాట్లాడుతూ.. స్వార్థంతో బతకండి అని వ్యక్తిత్వ వికాసం పేరుతో పుస్తకాలు కూడా వస్తున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు.నిస్వార్థ పరులను బలహీనులుగా చూసే పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫలానా తేదీలోపు మావోయిస్టు పార్టీని లేకుండా చేస్తామని గడువు పెట్టి మరీ ప్రకటించడం అన్యాయమని విమర్శించారు. ఒక సిద్ధాంతాన్ని విశ్వసించి, సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్న మావోయిస్టుల ను చంపి పోలీసులు ఆనందంతో నృత్యం చేయడం అమానుషమని దుయ్యబట్టారు. ఉమ్మడి ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చంద్రకుమార్ మాట్లాడుతూ.. 2026, మార్చి31 నాటికి మావోయిస్టులను లేకుండా చేస్తామని కాదు, ఈ దేశంలో నిరుద్యోగాన్ని, అవినీతిని నిర్మూలిస్తామని ప్రకటించండి అని సవాల్ విసిరారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిస్తామని ప్రకటించండి. గడువు పెట్టాల్సింది మంచి కోసమే గానీ మనుషులను చంపటానికి కాదని అన్నారు. మానవ హక్కుల వేదిక జాతీయ కన్వీనర్ జీవనకుమార్ మాట్లాడుతూ 1969లో బూటకపు ఎన్ కౌంటర్ హత్యలు మొదలయ్యాయని ప్రస్తావించారు. ఇప్పటి వరకు 4,200 మంది ఎన్ కౌంటర్‌లో చనిపోయినట్లు తెలిపారు.ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్ పేరుతో చంపి, వారి భౌతిక కాయాలను కుటుంబ సభ్యులకు ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. మావోయిస్టులు కూడా ఇన్ఫార్మర్ల పేరుతో అమాయకులను చంపే ప్రయత్నం మానుకోవాలని జీవన్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో ఆచార్య భగవంత్ రెడ్డి, ప్రజా గాయని విమలక్క తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి



**నేటి సాక్షి కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 2:** చింతల మానే పల్లి పోలీస్ పరిధిలో తెలంగాణలో ఎమ్మెల్సీ ఎలక్షన్స్ మరియు మహారాష్ట్రలో అసెంబ్లీ ఎలక్షన్స్ సమయంలో గూడెం గ్రామ శివారు లలో నిల్వచేసిన మద్యం పై విశ్వసనీయ సమాచారం ఆధారంగా పట్టుబడ్డాయి, ఈ స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యాన్నీ ఆదిలాబాద్ జిల్లా ఎక్సైజ్ కమీషనర్ ఆదేశాల మేరకు CR.No.B2/85/DCA/2025 ప్రకారం, జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మరియు రెవెన్యూ పంచుల స్థానిక పోలీసుల సమక్షంలో 21లక్షల, 50వేల890 విలువైన మద్యాన్ని, వీడియో రికార్డింగ్ చేయిస్తూ పూర్తిగా ధ్వంసం చేసారు . అనంతరం పోలీస్ స్టేషన్ అధికారులకుమరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో కాగజ్నగర్ డీఎస్పీ రామానుజన్ ,కౌటాల సిఐ రమేష్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ జ్యోతి కిరణ్, ఎక్సైజ్ సిఐ రవి, ఎస్సై నరేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వివిధ శాఖల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, సీజనల్ వ్యాధుల బారీన పడకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ విస్తృత అవగాహన కల్పించాలన్నారు. గురుకుల విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలను అధికారులు సందర్శించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు చికున్ గున్యా, డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధుల బారీన పడకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంతాలలో ఓపెన్ ప్లాట్లలో వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని, సంబంధిత ప్లాట్ల యజమానులకు నోటీసులు ఇవ్వాలన్నారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో ఉపయోగకరంగా లేని వస్తువులు ఉన్నట్లయితే తీసేయాలన్నారు. పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని ఎంఈఓ లు, మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు సీజనల్ వ్యాధులకు సంబంధించిన కర పత్రాలను పంపిణీ చేయడంతో పాటుగా వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేయాలన్నారు. నీరు నిల్వ ఉండి లార్వా వృద్ధి చెందకుండా నిరోధించాలన్నారు. గ్రామ పంచాయతీలలో ఆయిల్ బాల్స్ అందుబాటులో ఉంచాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు కనీసం ఒక వార్డును తనిఖీ చేసి నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యాసంస్థల్లో మంచినీటి వసతి, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించాలన్నారు. వంట చేసే ప్రదేశంతో పాటు వంట వడ్డించే వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతి గురువారం పరిసరాలను పరిశీలించాలని, ఏవైనా నీటి నిల్వలు ఉన్నట్లయితే తీసివేయాలన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వర్షాకాలం దృష్ట్యా డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. వందరోజుల ప్రణాళికను రూపొందించి 24/7 పని చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యల గురించి డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. సీజనల్ వ్యాధుల అంశం అనంతరం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, నిర్మాణ సామగ్రి రేట్లు, వన మహోత్సవం, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ట్రైనింగ్ గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టవద్దు

## సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 2:** రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువుల సరఫరా జరగాలి - అధికారులను ఆదేశించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్. బాబు కాగజ్ నగర్.పట్టణంలోని బీట్ మార్కెట్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఈ రోజు ఎరువుల సరఫరా జరుగుతున్న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి వారీష్ బాబు.ఈ సందర్భంగా పలువురు రైతులు ఎరువుల సరఫరా సక్రమంగా జరగడంలేదని తాము ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. కాగజ్ నగర్ వ్యవసాయ అధికారి రామకృష్ణ మరియు PACS సిబ్బందిని పిలిపించి రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.ప్రతి రైతుకు ఎకరాకు రెండు బస్తాల చొప్పున యూరియా ఇస్తామని రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని వారు ఎమ్మెల్యే. తెలిపారు.

# ప్రిపరేటరీ సమావేశం

## బొంతు రామోహన్,డా.పర్ణికా రెడ్డి సమక్షంలో కీలక సమీక్ష



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా:మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలోని కేఎల్ఆర్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ కిచన్న లక్ష్మారెడ్డి అధ్యక్షతన చేవెళ్ల పార్లమెంట్‌కు సంబంధించిన ప్రిపరేటరీ సమావేశం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు బొంతు రామోహన్, చేవెళ్ల పార్లమెంట్ అబ్జర్వర్ ఎమ్మెల్యే డా.పర్ణికా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జులు, కన్వీనర్లు, కోఆర్డినేటర్లు,మార్కెట్ కమిటీ ఆలయ కమిటీల పాలకవర్గ సభ్యులు, సబ్‌కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంవిధాన్ లీడర్షిప్ ప్రోగ్రామ్ లో ఎంపీ వంశీ కృష్ణలి



**నేటి సాక్షి చెన్నూర్ టౌన్:** చెన్నూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ ప్రారంభించిన సంవిధాన్ లీడర్షిప్ ప్రోగ్రామ్ లో పాల్గొని మెమెంటోలు అందిస్తూ వైట్ టీషర్ట్ ఇనిషియేటివ్ లో భాగంగానియోజకవర్గంలోమెమెంటోలుఆవిష్కరించడమైనది ఈ కార్యక్రమాన్ని చెన్నూర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్మాట్లాడుతూ ఈ ఇనిషియేటివ్ యువతలో సంవిధానంపై అవగాహన, జవాబుదారీ నాయకత్వం పట్ల నిబద్ధతను తెలియజేస్తుంది తెలిపారు

# పోస్ట్ ఆఫీసర్లను సన్మానం





**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో చార్టెడ్ అకౌంట్ డే మరియు పోస్టల్ డే సందర్భంగా మన గోదావరిఖని పట్టణంలోని CA గడ్డం వెంకటేష్ మరియు గోదావరిఖని యొక్క ప్రథమ పోస్ట్ ఆఫీస్ అయినటువంటి పోస్ట్ ఆఫీస్ లోని నలుగురు పోస్ట్ ఆఫీసర్లను సన్మానం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి హాజరైనటువంటి స్ఫూర్తి లయన్స్ సభ్యులకు పేరు పేరున ధన్యవాదాలు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
3 జూలై 2025


# ఇంపాక్ట్ 99 స్కాలర్‌షిప్ ప్రోగ్రాం ప్రారంభం

## 1999 బ్యాచ్ నిట్ వరంగల్ పూర్వ విద్యార్థుల యొక్క మానవీయ ప్రయత్నం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నిట్ వరంగల్, పూర్వ విద్యార్థుల సంఘం (నిట్ వ) తో కలిసి, ఇంపాక్ట్ 99 స్కాలర్‌షిప్ ప్రోగ్రాం ప్రారంభించింది. 1999 బ్యాచ్ బి టెక్ పూర్వ విద్యార్థుల సౌజన్యంతో ఆవిష్కరించబడిన దాతృత్వ పూరిత కార్యక్రమం. విద్యార్థులకు విద్యా ప్రయాణంలో ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో, ఈ పథకం రూపొందించబడింది. ఇది ప్రతిభా వంతులు అయినా ఆర్థికంగా వెనుకబడి ఉన్న విద్యార్థులకు సహాయపడే విధంగా రూపొందించబడింది, తద్వారా వారు నిస్సం కోచంగా తమ విద్యను కొనసాగించగలుగుతారు. 2025-2026 విద్యా సంవత్సరానికి ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం, 2, 3, మరియు 4 సంవత్సరాల్లో కొనసాగుతున్న విద్యార్థులు మరియు తాజా పట్ట భద్రులు కోసం వర్తించనుంది. ఈ పథకం క్రింద కింది ముఖ్యమైన విభాగాల్లో ఆర్థిక సహాయం అందించబడుతుంది:ట్యూషన్ ఫీజు సహాయం ల్యాప్‌టాప్ సహాయం (ల్యాప్‌టాప్ లేని విద్యార్థుల కోసం) సాంకేతిక నైపుణ్య అభివృద్ధి కోర్సుల కోసం సహాయం (బాహ్య సర్టిఫికేషన్‌లు మరియు స్కిల్స్ అప్‌గ్రేడ్ కోర్సులకు) ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం యొక్క అధికారిక పోస్టర్‌ను నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ఆవిష్కరించారు. కార్యక్రమానికి డీన్లు మరియు ఇతర ప్రముఖులు హాజరయ్యారు, వారిలో ముఖ్యంగా:నిట్ వ వైస్ ప్రెసిడెంట్ చంద్రగిరి శ్రీనివాస్ నిట్ వ సెక్రటరీ డా. రామా, వరంగల్ చాప్టర్ అధ్యక్షులు పులి రవి కుమార్, స్కాలర్‌షిప్ కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న ప్రొఫెసర్ అంజనేయులు మరియు ప్రొఫెసర్ సైలజా ఈ సందర్భంగా ప్రొఫెసర్ సుబుధి మాట్లాడుతూ, ప్రతిభా వంతులను పోషించడంలో మరియు సమానవకాశాల కల్పనలో పూర్వ విద్యార్థులు కీలకపాత్ర పోషించగలరని పేర్కొన్నారు. 1999 బ్యాచ్ వారు చూపిన ఈ మార్గ దర్శకతను ఇతర పూర్వ విద్యార్థుల బృందాలు కూడా అనుసరించాలని ఆయన ఆకాంక్షించారు.

# ఐ ఎఫ్ టి యు జిల్లా నాలుగో మహాసభ విజయవంతం

## భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు (ఐ ఎఫ్ టి యు) జిల్లా నాలుగో మహాసభ విజయవంతం




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** బుధవారం ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గద్వాల పాత ఎంపీడీవో కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా వాల్మీకి భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు ర్యాలీ అనంతరం వాల్మీకి భవన్లో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ముఖ్య వక్తగా ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత 29 చట్టాలను సవరించి నాలుగు కోట్లుగా మార్చి పెట్టుబడిదారులకు ధనవంతులకు అనుకూలంగా చట్టాన్ని రూపొందించారు, 8 గంటల పని దినంలో మరల పద్దెనిమిది గంటల పని దినాన్ని తీసుకోరావడానికి కుట్రలు చేస్తున్నారు దీనితో కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ చిన్న ఉద్యోగాలు ఉన్న హక్కులు చట్టాల రద్దుతో శ్రమజీవులుగా బానిసలుగా మార్చబోతుంది కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలు దేశవ్యాప్తంగా కార్మిక వివిధ సమ్మెలో పోరాటాల్లో కోట్లాదిమంది పాల్గొని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైన ఉద్యమించాలని తెలియజేశారు

**ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జనార్దన్ మాట్లాడుతూ**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలను ప్రజలందరూ సంఘటితనం పోరాల్సిన అవక్షకత నేడే మరిత పెరిగిందని గ్రహించి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులను సంఘటితం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాల్సిన బాధ్యత కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తుంది ఐ ఎఫ్ టి యు అన్నారు

**న్యాయవాది మధుసూదన్ బాబు మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ చట్టాలను ఉల్లంఘిస్తూ కనీస వేతనాలు కార్మిక వర్గాన్ని అమలు చేయట్లేదు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్ డైలీ వేతనాల పేరుతో పెట్టుబడిదారీ విధానాన్ని ప్రభుత్వ రంగంలో ప్రవేశపెట్టడం అందమైన పేర్లతో కార్మికులను నిలువు దోపిడీ పాల్పడుతూ గద్వాల్ జిల్లా గ్రామపంచాయతీ రైస్ మిల్ భవన నిర్మాణం మిషన్ హమాలీతో పాటు వివిధ రంగాల పంచాయతీ కార్మికుల వర్గాన్ని సంఘటన చేసి జిల్లాలో కార్మికుల ఉద్యోగుల ఉపాధి అవకాశాలు మెరుగు కోసం వేతనాల పెంపు కోసం కూలీల పెంపు కార్మికుల హక్కు కోసం చట్టాల అమలు కోసం ఎన్నో సమరసిరిలా పోరాటాలు చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమిచేడు కార్తీక్, కోళ్ల అంజి, దానయ్య, హలీం పాషా, హరీష్, జుల్లకల్ మధు కొండాపురం నర్సింలు నాగరాజు గోవిందు బజరమ్మ మద్దిలేటి తిమ్మన్న శాంతన్న సత్యన్నా సువార్తమ్మ రంగమ్మ సంధ్యారాణి తదితర నాయకులు పాల్గొన్నారు

# శ్రీశక్తి పీఠం లో శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు

## శ్రీశక్తి పీఠం లో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మేకల తిరుమలరెడ్డి దంపతులు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని రాయలు చెరువు లో వెలసిన శ్రీ శక్తి పీఠంలో జరుగుతున్న శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా బుధవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి దంపతులు రాయలు చెరువు పేట నుండి శ్రీ శక్తి పీఠం దేవాలయం వరకు మేళా తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకుని వారాహి అమ్మవారికిఅదిక సంఖ్యలో మహిళలు పాల్గొని నాట్యాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శక్తి పీఠంలో వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఏడో రోజు అమ్మవారిని పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం వారాహి అమ్మవారిని అలంకరించిన తర్వాత భక్తులకు దర్శనం కల్పించారని ఆలయ ప్రాంగణంలో లఘు వారాహి దేవి మంత్ర హెూమం నిర్వహించారని ప్రతి యేటా జరిగే వారాహి దేవీ నవరాత్రులు ఉత్సవాల్లో మా కుటుంబ సభ్యులు గ్రామస్తులతో కలిసి మా గ్రామం నుంచి సారెను భక్తి శ్రద్ధలతో తీసుకుని వచ్చి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొని ముక్కులు తీసుకున్నామని తెలిపారు ముందుగా పట్టు వస్త్రాలు సమర్పించిన తిరుమలరెడ్డి కుటుంబ సభ్యులకు శక్తిపీఠం నిర్వహకులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించే తీర్థప్రసాదాలు అందజేశారు.

# అజయ్ కుటుంబానికి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి భరోసా

- ధైర్యంగా వుండండి మీ కుటుంబానికి అండగా వుంటాం..!
- ఏకపక్షంగా వ్యవహరించే పోలీసులపై ప్రయివేటు కేసులు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** పోలీసులు అజయ్ కుటుంబంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి... అలా చేయకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే వారిపై ప్రయివేటు కేసులు పెడదాం.. మీ విషయంలో ఎంత వరకైనా పోరాడుతాం.. మీకు పార్టీ అండగా ఉంటుంది.. ఎవ్వరు భయపడవద్దు..' అంటూ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అజయ్ కుటుంబీకులకు భరోసా కల్పించారు. చంద్రగిరి మండలం వైఎస్ఆర్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షులు అజయ్, అతని కుటుంబంపై టీడీపీ నేతలు దాడులు చేయించి తీవ్రంగా గాయపరచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అజయ్‌కు ఫోన్ చేసి ధైర్యంగా వుండండి.. మీ కుటుంబానికి మేమంతా అండగా వుంటాం.. విజయవాడ నుంచి రాగానే పోలీసుల వద్దకు వెళ్లి దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలని అడుగుదాం... చేయకుంటే ఆందోళనలు చేద్దాం.. అయినా సరే న్యాయం జరగకుంటే న్యాయస్థానంలో ప్రయివేటు కేసులు ఫైల్ చేసి న్యాయపోరాటం చేద్దాం.. మీకు ఏం జరగకుండా జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి గారు, రాష్ట్ర పార్టీ నేతలు అందరూ అండగా నిలబడతారు.. ఎవ్వరికీ భయపడవద్దు.. ధైర్యంగా వుండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం కక్ష కట్టి చెవిరెడ్డి కుటుంబంను అన్ని రకాలుగా వేదిస్తుండటంతో ఆయన విజయవాడ నుంచి బాధిత కుటుంబీకులను ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆ వెంటనే కొంత సేపటికి జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి గారు అజయ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం న రామగుండం కార్పోరేషన్ పరిధి ఐదో డివిజన్ మల్కాపూర్ గ్రామంలో నివసిస్తున్న శ్రీరాముల రవి(44) అనే వ్యక్తి కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మృతునికి ఒక కూతురు ఉన్నారు.

# అండగా నేనుంటాను

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రామగుండం నియోజకవర్గంలోని ప్రజలందరికీ అండగా నిలబడే నాయకుడిగా, ప్రతి మంచి, చెడు సమయంలో పౌరులతో పాటు ఉండే మానవతావాది రాజ్ ఠాకూర్. మరోసారి తన మానవీయతను చాటుకున్నారు. ఇటీవల 5వ డివిజన్ పరిధిలో చోటు చేసుకున్న పలు అనుభవ దుఃఖదాయక సంఘటనల కారణంగా తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలను వ్యక్తిగతంగా పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలను కలిసిన ఎమ్మెల్యే వారి బాధను దగ్గరుండి పంచుకుంటూ, మీ బాధ నాకు వ్యక్తిగత బాధలా అనిపిస్తోంది. ఒక నాయకుడిగా కాదు, ఒక తమ్ముడిగా, అన్నగా, కొడుకులా మీకు తోడుంటాను, అని చెప్పారు. వారి మాటలలో కనిపించిన మానవతా స్ఫూర్తి అక్కడి ప్రజల మనసును తాకింది. ప్రతిఒక్క ఇంటికీ వెళ్లి, ప్రతి కుటుంబ సభ్యునితో మాట్లాడి, వారిని ఓదార్చే ప్రయత్నం చేసిన నిస్వార్థ సేవకు ప్రతి ఒక్కరు ప్రశంసలతో అభినందనలు తెలిపారు.

# డాక్టర్స్ డే సందర్భంగా సన్మానం



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని గోదావరిఖని పట్టణంలోని ప్రముఖ ఆరుగురు డాక్టర్లు DR విజేందర్ రెడ్డి DRఅశోక్ కుమాంDR దుర్గాప్రసాద్ DR అనిల్ కుమార్ DR అరుణ్ కుమార్ గౌడ్ DR అనుశ్రీ కు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి హాజరైన గోదావరిఖని స్ఫూర్తి క్లబ్ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు

# పలు పాఠశాలలను సందర్శించిన విద్యాశాఖ అధికారి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కేటి దొడ్డి మండల పరిధిలోని కేజీ బీవీ యు.పి.ఎస్ గువ్వలదిన్నె తూర్పు తండా పూజారి తండా పాఠశాలలను కేటి దొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు బుధవారం సందర్శించి పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆయా పాఠశాలల్లో వసతుల గురించి మధ్యాహ్నం భోజనం వసతి గురించి విద్యార్థుల చదువుల పట్ల నైపుణ్యాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం పాఠశాలల విద్యార్థుల హాజరు శాతం పాఠశాలల మౌలిక వసతుల గురించి అదే విదంగా ఇంకా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు అందకపోతే ఉపాధ్యాయుల చర్యలు తీసుకొని పిల్లలకు పుస్తకాలు అందజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం ఆయా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన వంట గదులను తనిఖీ చేశారు వంట గదులు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు పిల్లలకు రుచికరమైన భోజనాలు పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సి ఆర్ పి ఎఫ్ యుగంధర్ పాపయ్య శివరాజ్ తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# నారా చంద్రబాబుకి ఘన స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ

### కుప్పం పర్యటనకు విచ్చేసిన ఏ.పి.సియం శ్రీ చంద్రబాబుకి ఘన స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) కుప్పం :** రెండు రోజుల చిత్తూరు జిల్లా పర్యటన నిమిత్తం కుప్పానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శాంతి పురం మండలం, కడపల్లెలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సాదర స్వాగతం పలికారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సి.యం.శ్రీ నారా చంద్రబాబు నాయుడుతో కలిసి పాల్గొన్నారు నిత్య కృషీవలుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని , ఆయన సారధ్యంలో పని చేయడం చాలా ఆనందంగా ఉందని ఎంపీ అన్నారు.. అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సంస్కరణలు ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారుస్తామని దగ్గుమళ్ళ అన్నారు కుప్పాన్ని ప్రపంచ చిత్ర పటంలో నిలిపిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తాను కూడా చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



# బ్రిడ్జి మంజూరు

### జూరాల పర్యటనకు ముందే ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడిన ఎంపీ డీకే అరుణమ్మ



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జూరాల పరిస్థితి, దిగువన బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకతను వివరించిన డీకే అరుణమ్మ బ్రిడ్జి లేకపోవడం వల్లే డ్యాంకు కూడా ఇబ్బంది ఉన్నదని వివరించిన ఎంపీ జూరాల డ్యాం స్థితిగతుల గురించి, డ్యామ్ సేఫ్టీ, మెయింటెనెన్స్ తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మంత్రి పర్యటనకు ముందే ఉత్తమ్ కుమార్ రెడ్డికి వివరించిన డీకే అరుణ కొన్ని ఏళ్ల నుంచి బ్రిడ్జి పెండింగ్ లో ఉన్నదని దానిని వెంటనే మంజూరు చేయాలని కోరారు.మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ కోరిక మేరకు బ్రిడ్జి మంజూరి ఆర్ అండ్ బి శాఖ ద్వారా మంజూరు చేయించడం పట్ల బ్రిడ్జి పనులు జరుగుతాయో లేదో అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. ఇరిగేషన్ శాఖ ద్వారా మంజూరు చేయించి ఉంటే బాగుండేదని అభిప్రాయం కూడా వ్యక్తం అవుతున్నది. ఏది ఏమైనా ఇదివరకులా కాకుండా వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని డీకే అరుణ కోరారు.

# అడిషనల్ కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన..



**నేటి సాక్షి రిపోర్టర్ రమేష్ :**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) : బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్గా పనిచేస్తూ జిల్లా అడిషనల్ కలెక్టర్గా వి.లక్ష్మీనారాయణ కి ప్రమోషన్ వచ్చిన సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా నేటి సాక్షి రిపోర్టర్ రమేష్ మిత్రుడు వెంకటేష్ ఏసు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిందితుడిపై కోర్టు వారెంట్ జారీ

### - ఎస్ఐ బి. తిరుపతి రెడ్డి

**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి పోలీస్ స్టేషనులో నేరం నం.17/2014 కింద నమోదైన కేసులో నిందితుడిగా ఉన్న కల్లూరి శ్రావణ్ (తండ్రి కొమరయ్య, వయసు 22, గ్రామం: బెజ్జంకి) పై SC/ST అట్రాసిటీస్ చట్టం, పోక్సో చట్టంతో పాటు ఇతర ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు కాగా, ఆయన కోర్టుకు హాజరు కాకపోవడంతో సిద్దిపేట ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి వారంటు జారీ చేశారు. నిందితుడి ఆచూకీ తెలియకపోవడంతో సీఆర్‌పీసీ సెక్షన్లు 82, 83 ప్రకారం అతడిని ప్రకటిత నేరస్తుడుగా ప్రకటిస్తూ నోటీసులు జారీ చేశారు.ఈ నేపథ్యంలో నిందితుడు జూలై 7, 2025 ఉదయం 10:30 గంటలకు ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ కోర్ట్, సిద్దిపేటలో హాజరుకావాల్సిన అవసరం ఉందని కోర్టు ఆదేశించింది. ఒకవేళ నిందితుడు హాజరు కాకపోతే, అతడి పేరిట ఉన్న స్థిర, చరాస్తులను అటాచ్ చేయడం కోసం సీఆర్‌పీసీ సెక్షన్ 83 ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని ఎస్ఐ. బద్దిపడగ తిరుపతి రెడ్డి తెలిపారు.

# విద్యా సామాగ్రి పంపిణీ



**నేటి సాక్షి,వేమనపల్లి:** మండలంలోని జిల్లెడ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తాను పని చేస్తున్న పాఠశాలలోని విద్యార్థులందరికి విద్యా సామాగ్రి షూస్, సాక్స్ ,టై, బెల్ట్, ఐడెంటి కార్డు, ఆట వస్తువులు ఇవ్వడం జరిగింది. ఇట్టి సమావేశంలో మండల విద్యాధికారి శ్రీధర్ రెడ్డి, సిఆర్పి అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాజీపేట రైల్వేస్టేషన్లో తనిఖీలు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీస్ జాగిలాలతో కాజిపేట్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానిత వ్యక్తుల బ్యాగ్ లతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. ఇన్‌స్పెక్టర్ సతీశ్, ఆర్.ఐ శివ కేశవులు, కాజీపేట్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణ నారావారిపల్లె-2029 అభివృద్ధికి సమగ్ర ప్రణాలికళ సిద్ధం

### అన్ని గ్రామాలలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కావాలి-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** తిరుపతి, జూలై 2 : స్వర్ణ నారావారిపల్లె -2029 అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలను త్వరితగతిన సిద్ధం చేసి పనులు చేపట్టాలని, అన్ని గ్రామాలలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు స్వర్ణ నారావారిపల్లె -2029 అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక అధికారిని శ్రీమతి సుశీల దేవి మరియు సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.స్వర్ణ నారావారి పల్లె -2029 లో భాగంగా జరగనున్న అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించి, నారావారిపల్లి అభివృద్ధిని త్వరితగతిన పనులు పూర్తి అయ్యేటట్లు ప్రణాలికను సిద్ధం చేసుకొని, అనుమతులు కావాల్సిన శాఖల ద్వారా పరిపాలనా ఉత్తర్వులను పొంది పనులను ప్రారంభించి పూర్తి చేయాలని తెలిపారు.వివిధ శాఖాధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ లింకేజ్ ద్వారా స్వయం సహాయ సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని, రిటైల్ అవుట్‌లెట్‌లు ఈజీమార్ట్ సహకారంతో రిటైల్ అవుట్‌లెట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ రంగానికి సంబంధించి కిచెన్ గార్డెనింగ్, టెర్రస్ గార్డెనింగ్‌పై గుర్తించబడిన కుటుంబాలకు శిక్షణ ఇవ్వాలని, వరి పొలాల్లో ధ్రవ జీవామృతం సుమారు 1000 ఎకరాలలో పిచికారి చేయాలనీ, రైతుల పొలాల్లో కిట్ల ఏర్పాటు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు 100% సోలరైజేషన్ సంబంధించిన పంచాయతీల్లో సర్వీసులను త్వరగా సోలరైజ్ చేయాలని, విద్యా రంగానికి సంబంధించి అన్ని పాఠశాల భవనాలను, డిజిటల్ లైబ్రరీ, మైదానం లెవలింగ్ వంటి వసతుల కల్పన ఏర్పాటు చేయాలని, ఆరోగ్య & మహిళా సంక్షేమం ద్వారా మహిళా పోలీసులకు ఆన్‌సైట్ స్క్రీనింగ్ అప్లికేషన్‌లపై శిక్షణ, 8 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎ ఒన్ ఆధారిత స్క్రీనింగ్‌ల 100% పూర్తి చేయాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి ద్వారా సి సి రోడ్లను, త్రాగునీటి ట్యాంక్లు, 33/11 కె వి ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్లు పూర్తి చేయాలని తెలిపారు. నారావారిపల్లి సి హెచ్ సి,సి ఎస్ సి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని (వ్యక్తిగత మరుగుదొడ్లు) పనులు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలని, స్వచ్ఛత కోసం హెూం కంపోస్టింగ్ లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి లకు అందించిన ఈ - ఆటో ల వలన రోజు వారి ఆదాయం గతంతో పోలిస్తే ఎంత ఆదాయ రాబడి వస్తుందో తెలుసుకోవాలని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంత మందికి శిక్షణ ఇచ్చారో, ఎంత మందికి ఉపాది కల్పించారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఎటువంటి అసాంఘీక కార్యక్రమాలు చోటు చేసుకోకుండా చూడాలని సంబందిత స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులను ఆదేశించారు. పల్లె వనం లు ఏర్పాటు చేయాలనీ, క్యాటిల్ షెడ్ లు అన్ని 100 శాతం పూర్తి చేయాలనీ, విద్యా శక్తి కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అలాగే మిగిలిన శాఖల వారు కావలసిన పరిపాలన అనుమతులను పొంది స్వర్ణ నారావారిపల్లి - 2029 అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిని శ్రీమతి సుశీల దేవి, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్, డిఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, సి పి ఓ వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ ఏ.డి డా.ఏ.ప్రసాద్, ఏపీఎంఐపి సతీష్, మార్కెటింగ్ ఏ.డి సురేంద్ర బాబు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్.ఈ సురేంద్ర నాయుడు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్.ఈ పి.వి నరేంద్ర కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ఎస్ రాజు, పి.డబ్ల్యు.సి కో-ఆర్డినేటర్ వెంకట్, విద్యా శాఖ, ఐ.సి.డి.ఎస్, నెడ్ క్యాప్, ఆర్ & బి, అటవీ శాఖ, టూరిజం, పిడి గృహ నిర్మాణ శాఖ అధికారి మరియు స్వర్ణ నారావారి పల్లి - 2029 కి సంబందించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ కష్టం వచ్చినా తాము తోడుగా ఉంటాం

### గువ్వల చెరువు గ్రామంలో వైసిపి మాజీ ఎమ్మెల్యే యూట్యూబర్ ఓబుల పని పరామర్శ



**నేటి సాక్షి :** ఆత్మీయ అనురాగాలతో.. పేరుపేరునా పలకరించి , ప్రజల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.లి

రామాపురం గువ్వల చెరువు గ్రామం హరిజన వాడలో బుధవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పర్యటించారు. ఆత్మీయ అనురాగాలతో పేరుపేరునా అందరినీ పలకరించి, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి రైతులు, ప్రజలతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అదునుదాటి పోతున్నాసరైన వర్షాలు కురవ లేదని శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన ఏ పంటలకూ గిట్టుబాటు ధరలు కూడా లేవని తెలిపారు. రైతులు కష్టాలు పడుతుంటే కూటమి ప్రభుత్వం రైతు భరోసాను కూడా అందివ్వలేదని, పాల రేట్లు కూడా తగ్గాయని , ప్రభుత్వం నుంచి ఏ పథకం అందడం లేదని వారు శ్రీకాంత్ రెడ్డి ఎదుట వాపోయారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాము తోడుగా ఉంటామని శ్రీకాంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

**పరామర్శ...**

గువ్వల చెరువు హరిజన వాడకు చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త శివ (ఓబుల్ పాని) యూట్యూబర్ అపెండెక్స్ ఆపరేషన్ చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు. శివ నివాసానికి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్తుతులనడిగి తెలుసుకున్నారు. యూత్ లీడర్ అయోధ్యాపురం పవన్ కుమార్ రెడ్డి, సర్పంచ్ లు సుబ్బయ్య, ఆయూబ్ ఎంపిటిసి మౌలా, మాజీ సర్పంచ్ ముబారక్ ,డా రమణ, కో ఆప్షన్ జీలాన్, సుబ్బయ్య, సిరాజ్ ,ఫయాజ్, ఓబులేసు, రాజా,అలీ, యూత్ లీడర్ అయోధ్యాపురం పవన్ కుమార్ రెడ్డి, బలరాం, శ్రీను, మల్లయ్య, లక్ష్మీ నారాయణ, ప్రసాద్, బసయ్య,దొరబాబు, సగినాల శివ శంకర, జోహార్ అలీ,జన, జాబురుల్లీ పెద్ద సంఖ్యన అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాకునూరి విజయకుమార్ సహాయంతో ట్యూటర్ నియామకం

**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూలై 2 :-**మిర్యాలగూడ మండలం రాయినిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల లో 1 నుంచి 7వ తరగతి చదువుతున్న 75 మంది విద్యార్థులకు సాయంత్రము హెూమ్ వర్క్ చేయుటలో సహాయపడుటకు ఒక ట్యూటర్ ను రాయి నిపాలెం గ్రామానికి చెందిన శ్రీ కాకునూరి విజయకుమార్ ఆర్థిక సహాయం తో నియమించడం జరిగిందని గ్రామపంచాయతీ కార్యదర్శి రమణ తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 5 గం నుండి 6 గం వరకు గ్రామ పంచాయితీ ఆవరణలో క్లాసు నిర్వహించడం కోసం అవకాశమిచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కాకునూరి విజయ్ కుమార్ కు గ్రామ పంచాయతీ కార్యాలయం హాలు ను వినియోగించుకునే అవకాశం ఇచ్చిన గ్రామ కార్యదర్శి రమణ కు ధన్యవాదాలు తెలిపారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
3 జూలై 2025




# బో'నమో' పెద్దమ్మ తల్లి

## నల్లబెల్లిలో ఘనంగా బోనం పండుగ



**నేటి సాక్షి, నల్లబెల్లి :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో బుధవారం ముదిరాజు కులస్తులు వారి ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లికి సంప్రదాయం పద్ధతిలో ఘనంగా బోనాలు సమర్పించారు. ముదిరాజ్ గ్రామ అధ్యక్షులు పాండవుల రాంబాబు ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. తెలంగాణ రాష్ట్రంలో బోనాలు అంటే పెద్ద పండుగ ఆషాఢ మాసం బోనాల సందడితో మొదలు అవుతాయి. జూన్ నెల 26 నుంచి ఆషాఢమాసం బోనాలు మొదలయ్యాయి. బోనాల పండుగ రోజున గ్రామ దేవతలు ఎల్లమ్మ, పోచమ్మ ,మైసమ్మ గ్రామ దేవతలకు బోనాలు సమర్పించుకుంటారు. ఆషాఢ మాసంలో పోతరాజు వేషాలు శివసత్తులు లాంటివి ఎక్కడ చూసినా కనిపిస్తాయి. అనంతరం ఈ పండుగను ఉద్దేశించి గ్రామ అధ్యక్షుడు పాండవుల రాంబాబు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని బోనం అనేది మట్టి పాత్రలో బియ్యము పాలు బెల్లం వంటి పదార్థాలతో అమ్మవారికి ప్రసాదం సమర్పిస్తామని, ఈ బోనాన్ని భక్తులు తలపై పెట్టుకుని ఆలయానికి తీసుకెళ్లడం సాంప్రదాయమని, మహిళలు భక్తిశ్రద్ధలతో చేయడమే కాకుండా వారి కుటుంబ భద్రత సమృద్ధి కోసం దేవిని ప్రార్థించే ఒక రకమైన శక్తి పూజ అని అన్నారు. అన్ని రంగాలలో ముదిరాజ్ లు అభివృద్ధి చెందాలంటే ఆ అమ్మవారి చల్లని దీవెనలు అందరిపై ఉండాలని, ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని పెద్దమ్మ తల్లిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అనవసరంగా డయల్100కు కాల్

## అచులపూర్‌వాసి బైండోవర్



**నేటి సాక్షి, తాండూర్:** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అచులపూర్ గ్రామానికి చెందిన సైదాం మధునయ్య మద్యం మత్తులో ప్రతిరోజు డయిల్ 100కు కాల్ చేసి ఇబ్బందికి గురి చేస్తుండడంతో బుధవారం అతనిని తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్టు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఈ విషయమై పలుమార్లు అతనిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినా మార్పు రాకపోవడం తో చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి ఒక్కరూ 100 డయల్ నెంబర్ ను అనవసర కారణాలతో ఫోన్ చేయొద్దని, అత్యవసర ఆపద సమయాల్లో ఆ నంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని, లేని పక్షంలో వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బాధ్యతల స్వీకరణ



**నేటి సాక్షి, హైదరాబాద్:** తార్నాక డివిజన్ జలమండలి అసిస్టెంట్ ఇంజినీర్‌గా వినయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డితో పాటు టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డిని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ తార్నాక డివిజన్ పరిధిలోని జల మండలి సంబంధిత సమస్యలు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, పెండింగ్‌లో ఉన్న పనులపై దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు.

# ఇండోర్ లాగా కరీంనగర్‌కు పేరు తీసుకొస్తాం

- డంప్ యార్డు సమస్య పరిష్కరిస్తా.. • ఇందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతా..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి
- నిధులు మంజూరు చేయిస్తా.. • కేంద్ర మంత్రి బండి సంజయ్ తోనూ మాట్లాడుతా..
- కరీంనగర్ స్మార్ట్ సిటీ కాదు.. స్మార్ట్ లెస్‌గా తయారు చేశారు బీఆర్ఎస్ నేతలు..
- కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు



**నేటి సాక్షి, కరీంనగర్:** సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, డంపు యార్డు సమస్య పరిష్కారంలో ఇండోర్ లో అనుసరించిన విధానాన్ని కరీంనగర్లో అమలు చేసి తీరుతామని, డంపు యార్డు సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. నగర శివారులో డంపు యార్డు సమస్య చాలా తీవ్రంగా ఉందని, ప్రజలు శ్వాసకోశ క్యాన్సర్ ఇతర వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు పరిష్కార మార్గం కనుగొనేందుకే స్వయంగా డంప్ యార్డ్ పరిశీలించేందుకు వచ్చానని తెలిపారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ శివారులోని బైపాస్ రోడ్ లో ఉన్న డంపు యార్డును వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ట్రాక్టర్లో వెళ్లి డంప్ యార్డ్ పరిస్థితిని క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సమస్య వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు తదిత అంశాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, స్థానిక ప్రజల సమక్షంలో వెలిచాల రాజేందర్ రావ్ మాట్లాడారు. కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య పరిష్కరించేందుకు తాను ముందుంటానని, ప్రజల ఆవేదన కాదు ఇది నా ఆవేదన అని పేర్కొన్నారు. డంప్ యార్డ్ సమస్య చాలా తీవ్రంగా ఉందని, ప్రజలను నిత్యం వేధిస్తున్నదని ఈ సమస్య పరిష్కారానికి ఒక మార్గాన్ని అన్వేషిస్తున్నానని తెలిపారు.

భారతదేశంలోనే ఇండోర్ వేస్ట్ మేనేజ్మెంట్ డంప్ యార్డు సమస్య పరిష్కరించి.. మంచి పేరు సాధించిందని గతంలో ఇండోరు కరీంనగర్ కంటే అధ్వానంగా ఉండేదని పేర్కొన్నారు. భారతదేశంలోనే ఇండోర్ మంచి నగరంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నదని చెప్పారు. అక్కడ మన జిల్లా వాసి పరికిపండ్ల నరహరి మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారని, ఆయన డంప్ యార్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శానిటేషన్ విషయంలో అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి ఇండోర్ ను దేశంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దారని చెప్పారు. ప్రస్తుతం ఆయన భోపాల్ లో హెల్త్ సెక్రటరీగా పనిచేస్తున్నారని, కరీంనగర్ డంపు యార్డు సమస్యపై ఇటీవల ఆయనతో మాట్లాడానని తెలిపారు. గత 20 సంవత్సరాల నుంచి ఇండోర్ నగరం భారతదేశంలోనే అత్యుత్తమ నగరంగా అవార్డులు సాధిస్తున్నదని పేర్కొన్నారు.

### ఇండోర్‌తరహా వినూత్న కార్యక్రమాలు

సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, డంప్ యార్డ్ సమస్య పరిష్కారానికి ఇండోర్‌లో చేపట్టిన వినూత్న కార్యక్రమాలు కరీంనగర్ లో అవగాహన కల్పించేందుకు రెండు రోజులపాటు సెమినార్ నిర్వహిస్తామని, ఇందుకు ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించానని తెలిపారు. నరహరి సానుకూలంగా స్పందించి తప్పకుండా వస్తాను అని హామీ ఇచ్చారని రాజేందర్‌రావు పేర్కొన్నారు. తన తండ్రి జగపతిరావు అంటే ఎనలేని అభిమానమని పేర్కొన్నారని తెలిపారు. ఆ గౌరవంతోనే కరీంనగర్ వచ్చి సెమినార్లలో పాల్గొంటారని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇండోర్‌లో డంప్ యార్డ్ సమస్య పరిష్కారంలో ప్రధాన పాత్ర పోషించిన ప్రత్యేక నిపుణుల బృందాన్ని సైతం తీసుకురావాలని కోరానని చెప్పారు. ఈ సెమినార్ కు జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, సీడీఎంఏ శ్రీదేవి పలువురు అధికారులను ఆహ్వానించి సెమినార్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

### సీఎం దృష్టికి తీసుకెళ్తా.. బండితో మాట్లాడుతా..

తాను కూడా ఇందుకు సంబంధించిన నిపుణుల బృందాన్ని సైతం తీసుకొస్తానని చెప్పారు. డంపు యార్డు సమస్య పరిష్కారానికి తగిన బడ్జెట్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటానని రాజేందర్రావు తెలిపారు. కరీంనగర్ లోని ఐదు డివిజన్ల ప్రజల ఆవేదనను ముఖ్యమంత్రి ముందు ఉంచి నిధులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా ఇందుకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిసి నిధులు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నుంచి నిధులు ఇప్పించాలని కోరుతానని తెలిపారు. బండి సంజయ్ కరీంనగర్ బిడ్డగా ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని గుండెల్లో నుంచి మాట్లాడి ప్రజా ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

### స్మార్ట్‌లెస్‌సిటీగా మార్చారు..

గత బీఆర్ఎస్ పాలకులు స్మార్ట్ సిటీ పేరిట కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారని, కరీంనగర్ ను స్మార్ట్ లేస్ గా తయారు చేశారని మండిపడ్డారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ దరిదాపుల్లో కూడా లేకుండా చేశారని కానీ డంప్ యార్డ్ సమస్యకు మాత్రం పరిష్కారం చూపలేకపోయారని ధ్వజమెత్తారు. వారు చేసిన నిర్వాకం వల్ల ఇక్కడి ప్రజలు గంట గంటకు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతోపాటు సింగరేణి సీఎండీ బలరాం, ఎన్టీపీసీ అధికారులు పలు కంపెనీల పారిశ్రామికవేత్తలతో మాట్లాడి డంపు యార్డు సమస్య పరిష్కారంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తానని రాజేందర్ రావు తెలిపారు. 9 ఎకరాల్లో ఉన్న డంప్ యార్డ్ వల్ల ఇక్కడి ఐదు డివిజన్లకు సంబంధించిన ప్రజలు నిరంతనం గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను స్వయంగా డంప్ యార్డ్ పరిస్థితి చూస్తే తన కళ్ళల్లో నీళ్లు తిరిగాయని, ప్రజల ఏళ్ల నుంచి ఈ వేదన భరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గుట్టలు గుట్టలుగా డంపు పేరుకుపోవడం వల్ల దుర్గంధం వల్ల ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డంప్ యార్డ్ లో పేరుకుపోయిన చెత్తను తీసుకెళ్లి ఒద్యారం క్వారీ గుంతల్లో పోయడమా లేక రుక్మాపూర్ ప్రాంతంలో తరలించడమా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూస్తామని పేర్కొన్నారు.

### సమస్య పరిష్కరించేందుకు వచ్చా..

ఎన్నికలు ఉన్నాయనో.. ఓట్ల కోసమో.. ఇక్కడికి రాలేదని.. ప్రజల సమస్యను పరిష్కరించేందుకు తాను ఇక్కడికి వచ్చానని రాజేందర్ రావు స్పష్టం చేశారు. ఈ సమస్య తన సమస్యగా భావించి పరిష్కరించేందుకు పరిష్కార మార్గాలను కనుక్కుంటానని, ఇక్కడి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని అధైర్య పడవద్దు అని మీ వెంట నేనుంటానని భరోసా కల్పించారు. ఈ సమస్య పరిష్కారానికి ఒక కార్యాచరణ ప్రారంభించి ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. మనసుంటే మార్గం ఉంటదని సమస్య పరిష్కారానికి అనేక మార్గాలు ఉంటాయని, ఆ దశగా ఆలోచిస్తే తప్పకుండా ఫలితం లభిస్తుందని రాజేందర్ రావు పేర్కొన్నారు. డంపు యార్డు సమస్య పరిష్కారంలో ఎల్లప్పుడు ముందు ఉంటానని, ప్రజల బాధలు అర్థం చేసుకొని ఈ సమస్య పరిష్కారానికి నిరంతరం పాటుపడతానని రాజేందర్రావు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఈ సమస్య తన ఆవేదనగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైద్యులు అంజన్ కుమార్, కట్ల సతీష్ పడిశెట్టి భూమయ్య, ఆకుల నరసన్న గంట శ్రీనివాస్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు కర్ర రాజశేఖర్, కోటగిరి భూమా గౌడ్, గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, సిరాజు హుస్సేన్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, ముద్దసాని క్రాంతి ఆకుల ఉదయ్, దొంతి గోపి, శ్రావణ్ నాయక్, బత్తిని చంద్రయ్య గౌడ్, గడ్డం శ్రీరాములు, బొమ్మ ఈశ్వర్ గౌడ్ బోనాల మురళి పలువురు నాయకులు, స్థానికులు మంగ, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.